# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net    http://www.TeluguJyothi.com    March – April 2013




# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

## PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 30 సంచిక: 2

మార్చి – ఏప్రిల్ 2013



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***Vasant Naidu Tanna***
287 Pinelli Drive
Piscataway, NJ 08854
(732) 319-8155
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Ananta Sudhaker Uppala***
(908) 251-5330
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Dr. Murty Bhavaraju***
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Kanaka Tatikola** and **Vasant Naidu Tanna** representing TFAS Board of Trustees.


## మా మాట

తెలుగు సాహిత్యం మళ్ళీ జ్ఞానపీఠానెక్కింది. ప్రముఖ రచయిత శ్రీ రావూరి భరద్వాజకు ఈ సత్కారం లభించింది. రావూరి వారి రచన "పాకుడు రాళ్ళు", ఇంతకుముందు జ్ఞానపీఠాన్ని సాధించిన "రామాయణ కల్పవృక్షం", "విశ్వంభర" కావ్యాల సరసన చేరింది. జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చవిచూచిన శ్రీ రావూరి భరద్వాజ గారికి ఈ పురస్కారం రావడం ప్రతీ తెలుగువాడూ చాల అనందించ దగిన విషయం. ఆలస్యం గా అయినా ఈ పని చేసిన జ్ఞానపీఠ అవార్డు కమిటీ ప్రశంసనీయం. గతంలో జ్ఞానపీఠ అవార్డు గడించిన రచనలు కవితాకావ్యలయితే, "పాకుడురాళ్ళు" సామాన్య జనజీవితాన్ని, ముఖ్యంగా సినీజగత్తులో వెలుగు నీడల్ని ప్రతిబిం బించిన రచన. తెలుగు వారికి ఈ ఘనకీర్తిని సంపాదిం చిపెట్టిన శ్రీ రావూరి భరద్వాజ పరిపూర్ణ ఆరోగ్యంతో ఇంకా చాలా కాలం జీవించాలని, ఇంకా ఎన్నొ గొప్ప రచనలు చెయ్యాలని తెలుగు జ్యోతి ఆశిస్తూ వారిని అభినందిస్తోంది. "అహింసా పరమో ధర్మః" అని చాటి చెప్పి, దండెత్తి వచ్చిన శత్రువుని కూడా ప్రేమతో అక్కునచేర్చుకునే సాంప్రదాయం నుంచి వచ్చిన మనకు మత సామరస్యం సాధ్యమయినా, ఇతర మతావలంబుల దేశాల్లో ఇది ఎంత వరకూ సాధ్యమో చర్చించిన డా. గవర సాన గారి రచన "మత సామరస్యము సాధ్యమా?" ఇండియా వెళ్ళినప్పుడల్లా తిరు పతి వెళ్లడం, అక్కడ పడ్డ పాట్లు గురించి ఓ జీవిత కాలం విసుక్కోవడం మనందరికీ అనుభవైకవేద్యమే. దాని గురించి ఆలోచింపచేసే రచన "వెంకటేశ్వరుని చిరునామా", డా. చింతపల్లి గిరిజా శంకర్ గారి రచన. ఒకటికి రెండు సార్లు అడిగి చప్పట్లు కొట్టించే ప్రయోక్త (ఎంసీ) లపై చురక భావ రాజు భారతి గారి "మరొక్కసారి..." పదవ తరగతి చదివే అభి తడకమళ్ళ ఇంగ్లీషు కవిత "I am from India". ఇంకా డా. తన్నీరు కళ్యాణ్ కుమార్ గారి తెలుగు సాహిత్యం పై విశ్వకవి టాగోర్ ప్రభావం గురించినా పరిశోధక వ్యాసం, పంచ భర్తృక అయిన ద్రౌపది, పంచ మహా పతివ్రతల్లో ఒకరిగా స్థానం పొందడానికి, ఉత్తమ ఇల్లాలిగా సత్కీర్తి గడించడానికి తగిన కారణాల్ని ఎత్తి చూపే రచన "పరిపూర్ణ ద్రౌపది", సాయి బ్రహ్మానందం గారి రచన. ఇంకా డా. వేమూరి వారి మెరపులు, పాపినేని శివశంకర్ , వాధులస గారి కవితలు , ఈ సంచిక ప్రత్యేకతలు. మీరు చదివి, మీ నేస్తులతో చదివించండి. అంతేకాదు మీ అభిప్రాయాల్ని, వీలయితే మీ రచనల్ని మాకు పంపించండి.

భవదీయుడు దివాకర్ పేరి.

విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| I am from India - Abhi Tadakamalla | 5 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 7 |
| వేణువే అంత - పాపినేని శివశంకర్ | 11 |
| వెంకటేశ్వరుని చిరునామా - డా. చింతపల్లి గిరిజా శంకర్ | 12 |
| ఓ! నా ప్రవాస భారతీయమా! వాధులస | 18 |
| తెలుగు సాహిత్యంపై ... డా. తన్నీరు కళ్యాణ్ కుమార్ | 19 |
| మతసామరస్యము సాధ్యమా? గవరసాన సత్యనారాయణ | 24 |
| మరొక్కసారి... భావరాజు భారతి | 30 |
| త్యాగరాజ కీర్తనలు – గేయం మనోహర భోగా | 33 |
| పాడరే స్వాతంత్ర గీతిక - దూపాటి శేష కుమారాచార్యులు | 34 |
| మెరుపులు - పాంచజన్య (ఎం. వీరేశ్వర రావు) | 34 |
| కాల మహిమ - కామేశ్వరి భమిడిపాటి | 35 |
| పరిపూర్ణ ద్రౌపది - సాయి బ్రహ్మానందం గొర్తి | 36 |


**Cover: ఉగాది– వసంత కన్య -తురగా చలం**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.


Stephen R. Shapiro, MD


Lawrence S. Kluger, MD


Jeffrey S. Unger, MD


Surya P. Irakam MD
FACP, FACG


Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

www.gastromedhealthcare.com
Gastromed@aol.com

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and Members,
విజయనామ మరియూ శ్రీ రామ

నవమి శుభాకాంక్షలు!!!!!

TFAS is getting ready for grand Ugadi Utasavaalu on April 21st, 2103 at JP Stevens high School in Edison, NJ. Ugadi as you know is a South Indian festival to commemorate the auspicious start of the New Year. We are holding a number of cultural events on the day and with a renewed presence and performances by both local and international artists. Art and talent, music, dance and drama will be the theme of cultural show. The event will commence with lunch 12:30 PM followed by cultural programs at 2:00 PM. We are also planning on a literary session and women's empowerment workshop.

On an important note, an Annual meeting notice has been sent to TFAS general membership that will be conducted as a part of this Ugadi event. There will be a presentation of annual report by our secretary and a financial report by our treasurer. An independent By-Laws committee consisting of Sri. Anand Paluri, Sri Murty Bhavaraju, Dr. Janani Krishna, Smt. Girija Kolluri and Sri. Mahender Musuku was appointed by the current board of trustees. On behalf of the trustees, I would like to express my gratitude for their hard work and commitment. Amendments to certain Articles have been proposed by this committee and were approved by current board of trustees and have been mailed to TFAS Life and Patron Members. These Amendments will be discussed at the Annual meeting.

In short, this Ugadi event on April 21st is a very significant meeting with great entertainment and valuable information all in one package. I request all of you to attend and enjoy the cultural events, the food and the shopping. As always, I would like to thank all the volunteers and other supporters for the unconditional help that they are rendering to our team. For details of this event and the upcoming events, please visit us at www.tafsnj.org.

Sincerely, **Manju Bhargava, TFAS President**

## I am from India

**Abhi Tadakamalla, 10th Grade**

Where Sethu is in the South
To the Himalayas in the North,
From the shores of
The Bay of Bengal
To the shores of
The Arabian Sea,
I am from India

Where the Ganga flows
Throughout the land
And the hearts of the people,
Where the golden Temples
Shine as an offering
To the Deities Above,
I am from India

Where Culture is strong
And never truly disappeared
Where Great Kings and
Great Queens have ruled
A place where great knowledge
Was born and cherished
I am from India

Where gods have once walked
As advisors and friends,
To right us from our wrong
And make sure all is well,
To speak great Epics
Such as the Bagavad Gita,
I am from India

Where foreigners had stood
Upon Her soil and stared
At Her precious value
In wealth not Mind,
When some had crushed
Her true beauty and wealth
I am from India


Where Her Values have spread
To all corners of the world
And are taught to all of
Those who wish to learn
Leaving Her with less than nothing
And with more than something
I am from India










Make every moment precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

# మెఱపులు : ప్రభుత్వ సంస్థలు

- వేమూరి వేంకట రామనాధం

ప్రభుత్వ సంస్థలు (public enterprises) నా ఆర్ధిక వ్యాసంగంలో ప్రధానస్థానం వహించినవని నామిత్రులు చాలమంది కి విదితమే, అనుకుంటాను; వాటికి చెందిన గ్రంధాలు నేనెన్నో వ్రాశాను, అని కూడా. యునైటెడ్ నేషన్సులో నాఉద్యోగం ప్రధానంగా ఈ సంస్థల రూపు రేఖలకు సంబంధించినదని కూడ చాల మందికి ఎఱుకయే. కాని నా మెఱపులలో ఈ విషయానికి సంబంధించిన వ్యాసం ఇంతవఱకు వచ్చినట్లు నాకు గుర్తు లేదు. కాలక్రమాన, కొన్ని దశాబ్దాలుగా చాల దేశాలలో – అన్ని ఖండాలలో – అతిప్రముఖ స్థానంలో ఉన్న ప్రభుత్వసంస్థలు, వాటి విస్తరణ, వెనుకబడ జొచ్చినవని మనం గమనిస్తున్నాము. ఈ పరిణామానికి బలవంతమైన కారణాలు ఉన్నాయి. యు. యన్. డి. పి. లో నేను చేసిన ఉద్యోగం యొక్క కేంద్రీకరణ ఈ విషయాల పైననే. ప్రపంచ వైశాల్యంలో క్రమంగా ప్రభుత్వసంస్థలు ప్రైవేటు రంగంలో కి జారటం గుఱించి, అందలి కష్టసుఖాలను గుఱించి ఎన్నో గ్రంధాలు వ్రాశాను; యునైటెడ్ నేషన్స్ వారు ప్రచురించారు.ఈ విషయాలకు సంబంధించిన వ్యాసం ఇప్పుడు నేను వ్రాయటానికి కారణం; ఇటీవలి "న్యూయార్క్ టైమ్స్"లో (జులై 23, 2012) గార్ ఆల్పరోవిట్జ్ (Gar Alperovitz) వ్రాసిన వాల్ స్ట్రీట్ (Wall Street) సమీక్షలో గల ప్రభుత్వ సంస్థా విశేషాలను గమనించినప్పుడు నాకు కలిగిన అభిప్రాయాలు సూక్ష్మంగా వివరించవలెనన్న ఉద్దేశం కల్గటమే. ఆర్థికవిజ్ఞాన చర్చలకు నేనలవడిన రీతిని లోతుగా వ్యాసం సమకూర్చకుండా, కొన్ని కొన్ని ప్రధానాంశాలను సాధారణ పాఠకలోక దృష్టికి సవ్యమైనట్లుగా ముచ్చటించుటే ఈ "మెఱపు" యొక్క కోణం.

ఆర్ధిక సంస్థల మధ్య "పోటీ" చెలరేగే కారణంగా అవి ఒక దానికి మఱొకటి మించిన రీతిని వృద్ధిచెందవలెనన్న తహ తహతో సంస్థాపరిపాలకులు పరిశ్రమిస్తారు; ఈ కారణంగా సంస్థా నిర్వహణ వ్యయం తగ్గుదలకు నిత్యప్రయత్నంలో నిమగ్నమై యుంటారు. ఇది సంఘానికి వాంఛనీయమైన పరిస్థితియే గదా. అయితే ఒక చర్చా సౌష్టవ రీత్యా - ఇంకొక సమానాంతర పరిస్థితి లభ్యం కావాలి; అదేమంటే ఆ సంస్థావాంఛ దాని ధరల నిర్ణయంలో ప్రతిబింబించాలి, అనగా ఉత్పత్తి వ్యయం తగ్గినదానికి సమానాంతరంగా కొనుగోలుదారులకు లభ్యమయ్యే క్రమంలో ధరలు కూడ తగ్గుముఖంలో ఉండాలి. వాంఛనీయ పరిస్థితికి "పోటీ" ప్రబలంగా ఉన్న ప్రైవేటు సంస్థారంగంలో అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆ అవకాశాన్ని కుదించి సంస్థానిర్వాహకులు తమ స్వంతలాభం హెచ్చు చేసికోదలచిన పరిస్థితిలో ప్రభుత్వం దృష్టి సారించి కొనుగోలుదారులకు ప్రయోజనం కల్గే విధంగా అజమాయిషీ (control) ప్రసరిచటం సవ్యం.ఈ వాంఛనీయక్రమంలో ఎన్నో ఎగుడుదిగుడులున్నాయని మనం మఱువ రాదు. ఉదాహరణకు : ప్రధానంగా, పరిస్థితులకు నిక్కమైన కారణక్రమం పసిగట్టటమే సులభం కాదు. అజమాయిషీ అధికారం గలవారు నిక్కంగా కొనుగోలుదారుని సౌఖ్యం తమ దృష్టిలో ఉంచుకొనటం, ఆ దృష్టిని నియంత్రణ శ్రేణిలో సఫలీకృతం చేయటం , మనం అనుకున్నంత సులభం కాదు. ఈ సమస్యల వలన ఒక తేలిక మార్గం ప్రభుత్వాలకు గోచరించవచ్చును – గోచరించేది ముందు రోజులలో – ఆ సంస్థలను ప్రభుత్వీకరించటం (nationalizing), ఇక దాని సమస్యలు – మన కెఱుకయే గదా, తుదకు ఈ దినాలలో సంస్థల నెంతవఱకు ప్రభుత్వరంగం నుండి తప్పించగలమా అన్న దృష్టి చెలరేగి నట్లు మన కెఱుకయే. ఈ దృష్టిది విచిత్రమైన వలయమార్గమని మనం గ్రహించాలి. ఇది సూచించటమే ఈ వ్యాసం యొక్క ముఖ్యాశయం. మనం గ్రహించ వలసిన అంశం ఏమంటే ; ప్రైవేటు రంగంలోనూ, గుత్తవ్యాపార రంగంలోను గల లోటుబాటులను తొలగించే మార్గాలలో ప్రభుత్వ యాజమాన్యం ఒకటన్న ఊహ చాల దేశాలలో చాల ఆర్థికరంగాలలో ప్రముఖంగా ఉండేది, యిటీవలి వఱకు. కాని ఈ వరుసకు చిక్కని యెన్నో పరిస్థితులు, ఉదాహరణలు ఉన్నాయి. ప్రపంచ ప్రశస్తిని గన్న టి. వి. ఎ. (టెన్నిసీ వ్యాలీ అథారిటి), న్యూయార్కు ప్రాంతంలోని రవాణాసంస్థ, ప్రైవేటు రంగానికి పట్టం కట్టినదనుకున్న అమెరికాలోనే 2009 లోనుండి జెనరల్ మోటర్స్ అన్న బృహత్ సంస్థలోని వాటాలలో అత్యధిక భాగం ప్రభుత్వం చేతిలో ఉన్నవి. ప్రపంచం లో అతిబృహత్ సంస్థగా పేరొందిన అమెరికన్ ఇంటర్




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

AILA

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM

నేషనల్ గ్రూప్ లో ప్రభుత్వం చేతిలో సుమారు 60 శాతం మూల ధనం ఉంది; అనగా దాని ప్రవర్తనను నిర్ణయించే అంతిమ అధికారం. అంతేకాదు. పెద్ద పెద్ద సంస్థలను, వాటి సమ్మేళనాలను అదుపులో (control) పెట్టటం అంత సులభమైన కార్యం కాదని క్రమం గా విదితం అవుతున్నది – ప్రైవేటు సంస్థలకు పట్టం కట్టిన అమెరికాలోనే.

మరొక ప్రముఖ పరిస్థితి యేమంటే, పెద్ద సంస్థలు క్రమంగా తమ పరిశ్రమరంగంలో అత్యధికారవంతమైన కలయికలుగా తయారవుతున్నాయి. అమెరికాలో బ్యాంకింగు రంగం ఒక చక్కని ఉదాహరణ. క్రమంగా బ్యాంకింగు రంగంలోని అయిదు బృహత్ సంస్థలు – జే.పి. మోర్గన్, ఛేస్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సిటీగ్రూపు, వెల్స్ ఫార్గో, గోల్డ్ మన్ శాక్స్ – ఆ ఆర్థిక రంగంలో అత్యదికార శ్రేణి లో ఉన్నాయి; వాటి ఆస్తుల (assets) మొత్తం దేశం యొక్క సమగ్ర- ఆర్థిక – ఔన్నత్యంలో అతిప్రధాన భాగంగా పరిణ మిస్తున్నది. కొన్ని ఆర్థిక రంగాలలో ఈ విధంగా సంస్థలు బృహత్ – స్వరూపం రూపొందించుకొనటం మనం గమనిస్తూనే ఉన్నాము. అయితే యీ పరిణామం ఎంత వరకు ఆర్థికహేతుసహజమో, అటుకాక కేవలం గుత్త వ్యాపారస్థానం గుంజుకొన జూచే పారిశ్రామికులుల ప్రవర్తనమో, మనం జాగ్రత్తగా పరిశీలించ వలసియుంది. వ్యయం తగ్గించ గలిగే ఉద్దేశ్యంతో బృహత్ సంస్థగా వృద్ధి చెందే పరిస్థితికి, అటుకాక కేవలం “గుత్త” ప్రయోజనం ఆర్జించ దలచిన పెరుగుదలకు గల భేదం మనం సవిమర్శగా గమనించాలి; మొదటి పరిస్థితిలో ఆ పారిశ్రామికుల వ్యాపార విధానాలను తగు రీతిని పరిశీలించి కొనుగోలుదారుల క్షేమం వృద్ధి చెంద రీతిని వాటిని దిద్దునట్లుగా ప్రభుత్వపు అజమాయిషీ రూపుచెందాలి. కేవలం గుత్త స్థానం కోసం పరిశ్రమించే వారి పై ప్రభుత్వం తీవ్రమైన కట్టడి చేయవలసియుంటుంది. ఆ పారిశ్రామి కుల ఆస్తి తాహతు, ప్రభుత్వాధికారులతో వారికి గల సంబంధ విశేషాలు, ఈ సందర్భంలో మనం ప్రత్యేకంగా గమనించాలి, తగు రీతిని వీటిని ఎదుర్కొనే, లేక మార్చగలిగే, ప్రయత్నాలు చేయవలసి యుంటుంది. ఇక్కడ ప్రాధమిక విషయంలో ఏమంటే, కొన్ని ఆర్థికరంగాలలో సంస్థ బృహత్ స్వరూపం దాల్చవలసి యుంటుంది, వ్యయం తగ్గించే ముఖ్య కారణంగా. అటుకాక కేవలం లాభప్రయోజనం కోసమే సంస్థ పెద్దదయితే, దానిపై ప్రభుత్వ అజమాయిషీ తగినంత కఠినంగా ఉండాలి; అవసరాన్ని మించిన పెద్దతనం క్రమంగా తగ్గించ కలిగినట్లు ఉండాలి.ఈ సందర్భంలో బ హుజనప్రయోజనకరమైన తపాలాసంస్థను గురించి ప్రత్యేకంగా చెప్పటం ఉచితమనుకుంటాను. ఇది దాదాపు అన్ని దేశాలలోను ప్రభుత్వసంస్థగానే ఉంటుంది. చట్టరీత్యా దాని స్వరూపం ఎలా ఉన్నా, దాని నిర్వహణకర్తలు ఏవిధంగా ఏర్పడబడినా, దాని దై నందిన కార్యస్వరూపం బట్టి అది ప్రభుత్వం యొక్క అధీనంలో ఏ కొంతగా నైనా ఉండక తప్పదు.అయితే దైనికవ్యవహారములు నడ పటంలో దాని నిర్వాహకులకు తగినంత స్వాతంత్ర్యం చట్టరీతిగా ఉంటుంది.

తపాలా పరిశ్రమను గూర్చి ముఖ్యమైన మూడు మాటలు చెప్పవలసి యుంటుంది. **ఒకటి**, అది నడపటంలో వ్యాపారస్తు లకు వలసిన చాకచక్యం, దైనికవ్యవహార బాధ్యతలు నిర్వహిం చటంలో నిక్కమైన స్వాతంత్ర్యం ఉండవలసియున్నా, దాని వ్యవ హారసంచయం వ్యాపారం వలె ఉండగల్గినా – ప్రధానంగా సాంఘిక ఆవశ్యకత అన్న శ్రేణికి చెందుతుంది. **రెండు** , కాలక్రమాన తపాలా సంస్థ చేస్తూయున్న వ్యాపారరంగంలో కొన్ని కొన్ని భాగాల లో అదివరకు అంతగాలేని పోటీ తలయెత్త మొదల యింది. కేవలం ఉత్తరాల రవాణాలో కాదు, కాని రవాణాకై తపాలా సంస్థకు లభ్యమయ్యే బొత్తిలో క్రమంగా కొంత తగ్గుదల తలఎత్తిం ది. లోకులు పరస్పర సందేశాలు చేయటం తగ్గించారని కాదు, అవి జరిగే విధానాలలో మార్పులు రాజొచ్చినాయి. ముఖ్యం గా “e-mail“ వంటి నూతన సందేశమార్గాలు ఎంతగానో అభివృద్ధి చెంది, లోకులకు తృప్తి కలిగిస్తూ ఉండటంతో అదివరకు లాగా తపాలా మార్గాలలోనే పరస్పర సందేశాలు పంపవలసిన అగత్యం క్షీణిం చింది. వ్యాపారస్థులే కాక వ్యక్తులు కూడ ఈ క్రొత్త విధానం వైపు క్రమక్రమంగా ప్రముఖంగా మొగ్గుతున్నారు. ఇది ప్రపంచవ్యాప్త మైన పరిస్థితి. ఈ కారణంగా తపాలా సంస్థకు వస్తూఉన్న వ్యాపారంలో నిశిత మైన తగ్గుదల సంభవమయింది. **మూడు**, ఇలాంటి ఆర్థికపరిణామాల మూలంగా తపాలా సంస్థ యెడ ప్రజ అదొక వ్యాపారసంస్థ అన్న దృష్టిని కాక, అది జనసామాన్యానికి ప్రభుత్వం లభ్యం చేయవలసిన సౌకర్యం అన్న దృష్టి ప్రబలమ

**Roopa Nampally**

**Weichert Sales Associate**

Weichert, Realtors

EQUAL HOUSING OPPORTUNITY

MULTIPLE LISTING SERVICE MLS REALTOR



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

SOLD Weichert Realtors

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

వుతున్నది. వ్యాపారం వలె కాక జన సంరక్షణ కోసం వృద్ధి చేయ వలసిన పోలీసులభ్యత లాగా, క్రమంగా తపాలా సౌకర్యం కూడ కావలెననుకొన్న ప్రజానీకానికి అందుబాటులో ఉండవలెనన్న విశాలమైన సాంఘికదృష్టి మనం గమనిస్తున్నాం. గిరాకీ క్షీణిస్తు న్న ఈ వ్యాపారం యొక్క ఆర్థిక పరిణామాలను గురించిన బాధ ప్రజకు ప్రభుత్వానికి ఉంటుంది. కాని, ఏ కొంతగా నైనా ఈ సౌక ర్యం సాధారణ ప్రజానీకానికి లభ్యం అయియుండేటట్లు ప్రభుత్వం జాగ్రత్త వహించవలసి యుంటుందని బహుజనదృష్టి. ఈ సమస్య కు ఒక ఉదాహరణ: ఆర్థిక స్థాయి క్షీణించ కుండా తపాలాసంస్థ తీసికొనగల ఒక జాగ్రత్త శనివారం నాడు ఉత్తరాలను ప్రజకు అందజేయటం మానటం. ఈ విధంగా ఆ కొంత వ్యయం తగ్గుతుంది. కాని ప్రజకు సంభవించే బాధను మనం మఱువ కూడదు. అమెరికాలో ఈ విషయమైన తర్జన భర్జన మనం ఎఱిగినదే. అక్కడక్కడ పోష్టు బాక్సులను మూసివేయటం వంటి వ్యాయసంక్షిప్తవిధానాలను మనం గమనిస్తూనేవున్నాము; కాని "శనివారం" గుఱించి యింకా దృఢమైన నిర్ణయం తీసికొనబడ లేదు.ఈ వ్యాసంలో మొదట సూచించ బడినట్లు, కొన్ని వ్యాపారా లు వాటినిమించిన సాంఘిక ప్రాముఖ్య తను కల్గియుంటాయి. తపాలా ఒక ముఖ్యమైన ఉదాహరణ. దాని రూపురేఖలు దిద్దటంలోప్రభుత్వానికి నిశ్చయంగా ఏదో కొంత స్థానం ఉంటుంది.

## వేణువే అంత

**పాపినేని శివశంకర్**

అనాది అడవుల్లోంచో
అగాధ లోయల్లోంచో
రోదసీ రహస్తీరాల నుంచో
ఎక్కణ్నుంచి వచ్చిందో ఈ వేణువు
నన్ను వేదనా రంధ్రాలు చేసి ఊదుతుంది.
మంద్ర మంద్రం గా గుసగుసగా బరువు
బరువుగా
అలలు అలలుగా అనుభూతుల్ని
రంగరిస్తుంది
ఈ రాత్రి మాల్కోస్ లో విషాదించే వేళ
అంతరంగం నల్లమబ్బుల
ఆకాశమవుతుంది
ఎక్కడో రాళ్ళు కరిగి జాలువారుతాయి
గాయపడ్డ సముద్రాలు ఘోషిస్తాయి
దయాపుష్పాలు జలజలా రాలతాయి
కనబడని చేతులు దేహాన్ని నిమురుతాయి
వేల పావురాలు కువకువా వాలతాయి
ఎక్కడో రహస్యపు పొరల్లో
అద్భుత జీవరసాయన
సమ్మేళనం జరుగుతుంది
వేణువే అంత,
అంతర్లోక సంచారం చేస్తుంది
అంతలోనే దుఃఖ జ్వరాన్ని చేసి
పశ్చాత్తాపంతో కుమిలిపోయేట్లు చేసి
సమ్మోహిత జ్వాలని చేసి చివరికి
సమస్త శరీరాన్ని ఒకే ఒక్క
ద్రవీభూత బిందువుగా మారుస్తుంది
కోటి ప్రకంపనల మధుర పరికరం చేస్తుంది
అన్ని బంధాలు తెగదెంచి
నన్ను నా నుంచి విముక్తుణ్ణి చేస్తుంది
వేణువే అంత ఆనందమై వేధిస్తుంది
రాగాల జడిలో తడిసినప్పుడల్లా
పచ్చని పచ్చికనై, గుండె చెలమలో జాలి
ఊట నై
ప్రపంచాన్ని ప్రేమించటం తప్ప మరేమీ
చెయ్యలేని
అశక్తుడినీ, మహా శక్తిశాలినీ అవుతాను
నిసర్గ మానవుడినవుతాను
చివరి స్వరం ఒలికిపోయిన చోట
కాలం ఒకానొక సత్య సుందర
బిందువుపై ఆగిపోయిన చోట
జీవన మైదానం మీద
ఇంద్రధనుస్సునై మిగిలిపోతాను

**(హరిప్రసాద్ చౌరాసియా వెదురు వేణువు కి**

### మగవాళ్ళకు మాత్రమే

స్త్రీలను అర్థం చేసుకోవడం మహాకష్టం...
వాళ్ళ అందాన్ని పొగిడితే అబద్ధం ఆడుతున్నామంటారు, పొగడకపోతే సౌందర్య దృష్టి లేదంటారు.
చెప్పిందానికల్లా ఒప్పుకుంటే డూడూ బసవన్నని వెక్కిరిస్తారు. ఒప్పుకోకపోతే అర్థం చేసుకునే మనసు లేదంటారు.
ఎక్కువ మాట్లాడితే "బోర్" అంటారు, మాట్లాడకపోతే ప్రేమ లేదంటారు.

# వెంకటేశ్వరుని చిరునామా

- డా. చింతపల్లి గిరిజా శంకర్

అది 1979 సంవత్సరం. అమెరికా వచ్చిన ఆరేళ్ళకి మొట్ట మొదటిగా ఇండియా వెళ్తున్నాను. నా ప్రయాణం జులై లో. మా ఆవిడ, అబ్బాయి ఒక నెల ముందే ఇండియా వెళ్ళి మా బావ మరిదిదగ్గర వున్నారు. అప్పుడాయన రాజస్థాన్ లో ఒక చిన్న వూళ్ళో ACC కంపెనీ లో పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. డిల్లీకి రెండు న్నర గంటల ప్రయాణం. అప్పుడు మేము Detroit కి వందమైళ్ళ దూరం లో ఉండేవాళ్ళం. ఊరి పేరు బాటిల్ క్రీక్. శలవలు ఏ మాత్రం ఖర్చుపెట్టకుండా దాచుకుని ఆరు వారాలు శలవు తీసుకొని మా ఆవిడ అబ్బాయి వెళ్ళిన నెలతర్వాత నేను బయలుదేరాను.

అమెరికా వచ్చేముందు మాఅమ్మ, అత్తగారు, మా అత్తగారి తల్లి, మాకుటుంబం తిరుపతివెళ్ళి కళ్యాణం చేయించాము. అప్పుడు తిరుమలలో మూడురోజులుండి పొద్దున్నే సుప్రభాత సేవ..ఇత్యాది వన్నీ బాగా ఎంజాయ్ చేశాము. అప్పుడు మా అమ్మకి మా తిరుపతి ట్రిప్పు గుర్తుగా ఒక శాండల్ వుడ్ కర్ర జ్ఞాపికగా ఇచ్చాను. మా అమ్మ ఉత్తరాల్లో అది ఎంత మంచివాసన వస్తుందో,తను ఎలా రోజూ దానిమీద సానతీసిన గంధంతో దేముడికి పూజ చేస్తున్నదో రాసేది. నాకు చాలా ఆనందమయ్యేది, నేను మా అమ్మద్వారా దేముడి పూజలో భాగంపంచుకుంటున్నందుకు. ఆ ట్రిప్పులో, ఉదయాన్నే అక్కడ కాటేజిలో సుబ్బలక్ష్మి పాటలు మంద్రంగా వినిపిస్తూ, తిరుమలకొండమీది మంచు, చిరుచలి, భగవస్సాన్నిధ్యంలోని మైమరపూ - నా మనసులో ఒక చెరగని ముద్రవేసిందేమో, ఈసారి ఇండియా వెళ్ళినప్పుడు మళ్ళీ మా అమ్మని తీసుకొని తిరుపతివెళ్ళి కళ్యాణం చేయిస్తానని మొక్కుకున్నాను.

అప్పటికి కంప్యూటర్లూ, సెల్ ఫోన్లూ, ఇంటర్నెట్ ఇత్యాది లేవుగనక అమెరికా నించే తిరుపతిలో కళ్యాణానికి సన్నాహాలు చేద్దామని నిర్ణయించుకున్నాను. అమెరికా వచ్చి ఆరేళ్ళయిందేమో కాస్త డాలర్ పొగరు తలకెక్కింది. ఇక్కడనించి, తిరుపతి దేవస్థానానికి రాశాను. నేను ఫలానారోజున తిరుపతివస్తానూ, కళ్యాణం చేయిస్తాను, కనుక కాటేజి కళ్యాణం తేదీ రిజర్వేషన్లూ తిరుగుటపాలో పంపమని. కావలసిన ఖర్చులకి డబ్బులు డాలర్ల లోనే కడతానని హామీ ఇచ్చాను. (పాపం. మనది బీద దేశం, ఫారెన్ ఎక్స్చేంజ్ ఇద్దాములే అనే సదుద్దేశంతోనే సుమండీ.) నెలైనా నాకు ఎవ్వరూ రిప్లై యివ్వలేదు. కొంచెం అ(వ)నుమానం వేసి, మావాడొకడు గుంటూర్ లో బ్యాంక్ ఆఫీసర్ గా ఉన్నాడు, వాడికిరాశాను, అన్ని ఏర్పాట్లూ చెయ్యమని.

సరే ప్రయాణం రోజు రానేవచ్చింది. Airport కి వెళ్తుంటే దార్లో ఏదో పెద్ద యాక్సిడెంట్ జరిగిందని, హైవే ట్రాఫిక్ స్లో అయిపోయింది. హైవే మూసేశారు. డీటూర్ లన్నీ తీసుకుని ఎటుపోతున్నానో తెలియకుండా చాలా దూరం వెళ్ళాను.ఇంటర్ నేషనల్ ప్రయాణానికి రెండు గంటలముందే వెళ్ళాలంటారు. ఒకవేళ ఈ ఫ్లైట్ మిస్ అయితే అక్కడ రాజస్థాన్లో పల్లెటూరినించి నన్ను రిసీవ్ చేసుకొవడానికి డిల్లీ వచ్చే మాబావమరిదికి వర్తమానం పంపడం కష్టం. భగవంతుడు గుర్తొచ్చాడు. కలియుగావతారం తిరుపతి దేవుణ్ణే గుర్తుచేసుకుని, నా మొక్కుబడి ఆయనకి గుర్తుచేశాను. అన్నీ సక్రమంగా జరిగితే నా మాట నిలబెట్టుకుంటానూ (అంటే కళ్యాణం చేయిస్తానని) ప్రస్తుతం నువ్వు నీ మాట నిలబెట్టుకో స్వామీ, నన్ను ఎయిర్ పోర్ట్ కి సమయానికి తీసికెళ్ళమని పదేపదే ఆయనకి గుర్తుచేశాను. మొత్తం మీద ఏ అఘాయిత్యం జరక్కుండానే ఇండియా చేరాను. మా బావమరిది డిల్లీ వచ్చాడు, నా భార్యాపుత్రులతోసహా. అక్కడ వారం రోజులు రాజస్థాన్లో ఉండి, 24 గంటలు రైలు ప్రయాణం చేసి హైదరాబాదు చేరాను.

అమ్మని చూసి ఆరేళ్ళయింది. బంద్ మూలాన్ని బస్సులు లేకపోయినా టాక్సీలో ధైర్యంగా స్టేషన్ కి వచ్చింది. మొట్ట మొదటి సారి ఇండియా వెళ్ళడం కదా, అమ్మ, తమ్ముడూ, మరదలూ, అన్నయ్య, వదిన అంధరూ వచ్చారు. నాకు స్టేషన్లో ఏదో యుద్ధంలో గెలిచివచ్చిన వీరుడిలాగా ఫీలింగు వచ్చింది. హైదరాబాదు లో ఒకవారం ఉండి గుంటూరు బయలుదేరాము. నేను నమ్ముకున్న మా కజిన్, బ్యాంక్ ఆఫీసర్ కూడా హైదరాబాద్ వచ్చాడు ఆ సమయానికి. గుర్తుచేశాను వాడికి నా తిరుపతిప్రయాణం గురించి. వాడు హామీ ఇచ్చాడు, "నీకేం పరవాలేదు. గుంటూరు లో కలెక్టర్ నాకు బాగా దోస్తీ. అన్నీ చేయిస్తాను. నా కారూ డ్రైవరు



KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
www.manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience
All major credit cards accepted
➢ Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports
➢ Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT
➢ US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)
➢ Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
Van Wyck Expwy Kennedy Airport
Astoria Blvd Grand Central Pkwy
LaGuardia Airport
NEWARK AIRPORT USE EXITS 14 or 13A
495 EAST Lincoln Tunnel
EXIT 170A
395 NORTH Washington
Niagara-on-the-Lake 9
Niagara Falls 18
Fort Erie 46
KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience

ఇస్తాను. దర్జాగా వెళ్ళచ్చు" అని అభయహస్తమిచ్చాడు. నా అనుమానాలు నాకున్నా, వీడు అభయహస్తమిచ్చాడుకదా, నువ్వు కూడా కనిపెట్టి చూడు వెంకటేశ్వరా అని మళ్ళీ దేముడికి నా మొక్కు గుర్తుచేశాను.

అన్నాడేగానీ, గుంటూరు వచ్చాక కొన్నాళ్ళు పత్తాలేడు. మాయింట్లో ఫోన్ లేదు. సెల్ ఫోన్ లింకా రాలేదు. మొత్తం మీద వాడింటిచుట్టూ ప్రదక్షిణాలు చేసి చేసి (తిరుపతిప్రయాణానికి రిహార్సల్స్) ఒకరోజు వాణ్ణి నిలదీశాను. మొత్తం మీద తిరుపతిలో కళ్యాణం, కాటేజి అన్నీ కుదిరాయి. వాడు ముందే వార్నింగ్ ఇచ్చాడు "బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి, చాలా రద్దీగా ఉంటుందని". అయినా నేను పెద్ద జంక లేదు. "కళ్యాణం చేయిస్తుంటిని. కాటేజి ఉన్నది. కారున్నది. కళ్యాణం చేయించినవాళ్ళకి వేరే అడ్డ దారిలో చిన్న క్యూ లో దర్శనం ఉంటుంది" అని ధైర్యం చెప్పుకున్నాను. కాటేజీకి ప్రసాదాలు పంపిస్తారు (పూర్వ అనుభవం) తిన్నంత తిని మిగిలింది "పూర్ పీపుల్" కి దానం చేసి మొక్కుబడి తీర్చుకొని రావచ్చు అని ధైర్యంగా ఉన్నాను.

కళ్యాణం రేపనగా మావాడి కార్లో, నేనూ, మా అమ్మా, మా ఆవిడా, డ్రైవర్ రాంబాబూ బయలుదేరాము. నా సుపుత్రుడు వాడి చాలామంది కజిన్స్ తో ఆటల్లో నిమగ్నమైపోయి (వీడి అమెరికా పొగరు వాళ్ళదగ్గిర ప్రదర్శిస్తున్నాడు) రానన్నాడు. మా అమ్మా, మా ఆవిడా వెనక సీట్లో కూర్చున్నారు. నేను డ్రైవర్ పక్కన కూచున్నాను, వాడి కబుర్లు వింటూ. గుంటూర్లో బయలు దేరింది మొదలు తిరుపతిచేరిందాకా వాడు మాట్లాడుతూనే ఉన్నాడు. కార్లో ఏ.సి. లేదు. విండోస్ తెరిచి వుంచటంతో, దుమ్మూ.. గాలీ... బయట రొద.. రాంబాబు వాగుడు.. తో బుర్ర పాడయిపోయింది. అబ్బ ఇండియా ఎప్పుడు బాగుపడుతుందోగదా అని నేను చాలా జాలి పడ్డాను. వాడి సంభాషణలో ముఖ్యంగా చెప్పిన సారాంశం ఏమిటంటే.." తిరుమలలో వెంకటేశ్వరస్వామి లేడట. వున్నది "అసలు" విగ్రహం కాదట. "అసలు" వెంకటెశ్వరస్వామి శ్రీనివాసమంగాపురంలో ఉన్నాట్ట. మొట్ట మొదట తిరుమలోనే ఉండేవాట్ట. కలికాలం ముదిరి, నల్లధనం, పాషండుల బాధ భరించలేక శ్రీనివాసమంగాపురం వెళ్ళిపోయాట్ట. ఇది జరిగి చాలా వందల సంవత్సరాలయ్యిందట". మా అమ్మ ఇవన్నీ విన్నట్టులేదు. వింటే వాడి భరతం పట్టేదే. సగం సేపు నిద్రపో యింది. మిగిలిన సగం ఈ బయటి గాలీ, రొదలకి వినిపించి ఉండదు. ఇక మా ఆవిడకి.. కారెక్కితే motion sickness. ఆమెకి వెంకటేశ్వరస్వామి ఎక్కడున్నాడు అనేదానికన్నా, దగ్గరలో బాత్రూం ఎక్కడా అన్నది ఆవిడ సమస్య .

సాయంత్రం చీకటి పడుతూండగా కాటేజీకి చేరాము. పొద్దున్నే సుప్రభాతానికి నేనూ మా అమ్మా వెళ్ళాము. మళ్ళీ కాటేజీ కి వచ్చి స్నానాదులు ముగించుకొని, ధోవతులూ పట్టువస్త్రాలూ తగిలించుకొని కళ్యాణానికి వెళ్ళాము. ఆశ్చర్యం! రోజు 30 దంపతులు చేస్తార్ట. ఆ క్రిందటిరోజు ఏదో ఆటంకమొచ్చి కళ్యాణాలు చేయలేదుట. అందుకని, రెండురోజులవీ కలిపి అరవై దంపతులు, అంటే 120 మంది అన్నమాట. ప్లస్ వాళ్ళ కుటుంబాలూ, డ్రైవర్లూ, ఇత్యాది చాలామంది. తెలుగు సినిమా మొట్టమొదటి రోజు ఆటకి వచ్చినట్టు, ఇసకేస్తే రాలటల్లేదు. అసలే బలవంతం బ్రాహ్మణార్థం. పట్టుపంచెలూ ... పైన వేడి, చెమట, చిన్న కళ్యాణమంటపంలో అంతమంది జనం, హోమం, పొగ, అందరికీ మితిమీరిన భక్తీ..ఒకళ్ళమీద ఒకళ్ళుకూచొని, కళ్ళల్లో పొగ, మంట, వేడి, చెమట ఈతిబాధలన్నీ తట్టుకుని మొత్తం మీద అయ్యిందనిపించుకున్నాము. మా ఆవిడకి ఇటువంటివాటిమీద నమ్మకాల్లేవు. నాకే భక్తీ (లేక భయం) నేనేకదా మొక్కుకున్నది. పాపం అమ్మ మాత్రం అట్లాగే అన్నీ చూసింది. మా డ్రైవర్ మాతో రాలేదు. చెప్పానుకదా, వాడి వెంకటేశ్వరుడు శ్రీనివాస మంగాపురంలో ఉన్నాడు. కళ్యాణం చేయించినవాళ్ళకి స్పెషల్ దర్శనం. అని పేరేగానీ, లైన్ లో నించున్నప్పటినించీ "జరగండి, జరగండి" అని ఒకటే మంత్రం. ఇంతకష్టపడీ తనివితీరా దర్శనం చేసుకోవడానికి ఆస్కారం లేదు. అమ్మని పడిపోకుండా పట్టుకోవడం ఒక పక్క, నేను పడిపోకుండా నిలదొక్కుకోవడం ఒకపక్క, వెనక జనాల తోపుడూ, ముందుజనాల అరుపులూ "జరగండి, జరగండి.. టైం లేదు". నిజంగా స్వామి దర్శనం అయ్యిందోలేదోగానీ, "దేముడు కనిపించాడు." ఎంతగట్టిగా కట్టినా పంచ ఊడుతున్నది. చెమటకారిపోతున్నది. చెప్పానుగా. డాలర్ పొగరు బాగా ఎక్కిందని ఆ జనాన్ని చూసి "జాలి", ప్రభుత్వం మీద "కోపం" ఇంతకన్నా better arrangements చేయనందుకు. మొత్తం మీద ఎలాగో బయటపడ్డాం పరమాత్మ సన్నిధినించి. బ్రతుకుజీవుడా. కాటేజీకి వచ్చి మామూలు పాంటూ,చొక్కా



**Raja Kanukollu**
**Broker Associate**

## Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?

## Put experience to your advantage….. Call Raja!

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis….just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu……….***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21 Real Estate for Your World

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

# ESTHETIC DENTAL CARE

COMPLETE ORAL HEALTH SOLUTIONS

## Rajeev K. Upadya, DMD

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

వేసుకున్నాను. ప్రసాదాలొచ్చేటప్పటికీ నాలుగు దాటింది. మళ్ళీ మొదలెట్టాడు రాంబాబు, అదే మా డ్రైవర్" సార్. మీరు చేసిందంతా వేస్ట్ సార్. "అసలు" దేవుడు శ్రీనివాస మంగాపురం లోనే ఉన్నాడు సార్. అక్కడికి వెళ్దామండీ" అని మళ్ళీ చెవులో జోరీగ పోరు .

మా ప్లాన్ అలివేలుమంగాపురం వెళ్ళి, ఇంక ఆ రాత్రికి గుంటూరువెళ్ళిపోవాలని. అలివేలుమంగాపురం చూసుకొని బయలు దేరేటప్పటికీ ఆరయింది. మళ్ళీ మొదలెట్టాడు రాంబాబు వాడి శ్రీనివాసమంగాపురం మంత్రం. ఇప్పటికే నాకు చాలా విసుగ్గా ఉంది. పక్కన మా ఆవిడ సాధిస్తూనే ఉంది, "మీరే కదా మొక్కుకున్నది" అంటూ. మాఅమ్మ తిట్టేదాకా మేం దెబ్బలాడుకుంటూనే ఉన్నాం. ఇంతలో రాంబాబు పెద్ద ప్రకటన చేశాడు, " ఇదేసార్! శ్రీనివాసమంగాపురం."

భలే ఆశ్చర్యం వేసింది. Disappoint గూడా అయ్యాను. ఏమి వెంకటేశ్వరస్వామి గుడి ఇదీ? ఇక్కడా స్వామి ఉండేదీ? పోలీసులు లేరు, జనంలేరు, బస్సులు లేవు, అజమాయిషీ లేదు, టాక్సీలు లేవు, "జరగండి, జరగండి" అరుపులు లేవు. చాలా నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ఉంది చాలా చిన్నచూపువేసింది, అక్కడి దేముడి మీద. రాంబాబు మీద కోపం గూడా వచ్చింది. కొట్లు లేవు. రెండు కార్లున్నాయి గుడి ముందు. మేము కారు దిగేసరికి చీకటిపడింది. చిన్న చిరుజల్లు మొదలయింది. చల్లబడింది వాతావరణం. తిరుమల సీనుకి ఇక్కడి సీనుకి హస్తిమశకాంతరం అనిపించింది. ఉక్క పెట్టట్టం లేదు. వొచ్చాంకదా. దర్శనం చేసు కుందామనుకున్నాము. గుళ్ళోకి వెళ్ళాలంటే పూలూ పళ్ళూ కొనా లిగదా. ఒక కొట్టుంది. ఎక్కువ సరుకులు లేవు. సరే ఏవో కాసిని పూలూ, పళ్ళూ కొనుక్కొనిలోపలికివెళ్ళాం నలుగురమూ రాంబాబు గూడా వచ్చాడు. ఏమిటో వెల్తిగా ఉన్నట్టనిపించింది. పోలీసులు లేరు, జవాన్లు లేరు, లైన్లు లేవు. మొత్తం మీద పట్టుమని పదిమందిమి ఉన్నాము. పంతులుగారు స్వామివారికి అలంకరణ చేస్తున్నారు. తన్మయత్వంలో ఉండి పాటలు పాడు కుంటూ అలంకరణలో తృప్తిగా నిమగ్నమయిపోయున్నాడు. మేము వచ్చినది గమనించినట్లుగూడాలేదు. మిగిలిన భక్తులు గూడా కళ్ళుమూసుకొని ప్రార్థించుకుంటున్నారు, మా రాంబాబుతో సహా. అమ్మ మామూలే. ఏ రాయిలోనైనా దేముణ్ణి చూడగలదు. అక్కడ కళ్ళప్పగించి, చిరాగ్గా, అసహనంగా చూస్తున్నది, నేనూ, మా ఆవిడానూ. చేతిలో పళ్ళూ, పూలూ. నేను మా డ్రైవర్ ప్రోద్బ లం వల్ల వచ్చినవాణ్ణి. అప్పటికే "పైన" అనుభవం వల్ల కాస్త disappoint అయ్యి విసుగ్గా ఉన్నవాణ్ణి. తొందరగా గుంటూరు చేరదామనుకుంటూ చిరాకుగా ఉన్నవాణ్ణి. పూజారిగారేమో నా బాధ గ్రహించకుండా తన్మయత్వంతో ఆయన స్వామిని అలం కరించుకుంటున్నాడు. మళ్ళీ డాలర్ పొగరు తలకెక్కింది. గట్టిగానే విన్నపాలు వినిపించాను. "స్వామీ! కాస్త మా అర్చన చేయించండి. చాలా దూరం వెళ్ళాలి." అన్నాను. అప్పటికి ఆయన అలంకారం చెయ్యడం అయిపోయింది. నెమ్మదిగా కిందికి దిగాడు. వెనక్కి తిరిగాడు. తలకిందికి దించుకుని, పాడుకుంటూ మా దగ్గరికి వచ్చాడు. పూలబుట్ట తీసుకున్నాడు. నా కళ్ళల్లోకి చూ స్తూ,"**అక్కడ టైం ఇవ్వరు. ఇక్కడ మీకు టైం లేదు**" అన్నాడు.

ఒక్కసారి, వెంకటెశ్వరస్వామి పూజారి రూపం లో వచ్చి చెంప మీద ఛెళ్ళు మని కొట్టినట్లనిపించింది. డ్రైవర్ రాంబాబు అన్నీ తెలిసిన వేదాంతిలా చిరునవ్వునవ్వుతున్నాడు. అమ్మ అద్వైతిలా కళ్ళుమూసుకొని స్మరణచేసుకొంటున్నది. నేను చాలాసేపు నిశ్చేష్టున్నయి నిలబడ్డాను. ఆయన నా చేతిలో బుట్ట తీసుకొని మళ్ళీ తాపీగా పాడుకుంటూ స్వామివారి విగ్రహానికి పూజచేసి అర్చన ప్రసాదం తెచ్చి ఇచ్చేదాక నేనొక నిద్రాణ స్థితి లో ఉన్నాను. "రాంబాబు చెప్పింది నిజమా? లేక మహావేదాంతులు చెప్పినట్లు పరమాత్మ సర్వాంతర్యామి గనుక ఒకచోట ఉంటే అన్ని చోట్ల ఉండడా? “జరగండి జరగండి” అని కుక్కల్ని తరిమినట్లు తరిమే ఆ తిరుమలలో ఉంటాడా లేక తనివిదీరా మీ కళ్ళు నొప్పెట్టేదాకా చూడండని టైం ఇచ్చిన శ్రీనివాసమంగాపురం లోనా? లేక, అమ్మ అనుభూతిలాగా ఎక్కడబడితే అక్కడ ఉంటూ, మన మనసులోనే ఉంటాడా? "ఏది ఏమైనా, ఆయన అన్న మాట "**అక్కడ టైం ఇవ్వరూ, ఇక్కడ మీకు టైం లేదూ**" అన్నది మటుకు కొరడా దెబ్బలాగా తగిలి నా మనసుని చాలా రోజులు ఆరాటపెట్టి నాలో ఒకవిధమైన ఆధ్యాత్మిక మెలుకువ తెచ్చింద న్నమాట నిజం.

**మళ్ళీ నేను తిరుపతి మొక్కుకోలేదూ. వెళ్ళనూ లేదు.**

# SUBRAHMANYAM GANTI
## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
**(908) 822-1181**

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

# ఓ! నా ప్రవాస భారతీయమా!

**వాధులస (తుమ్మూరి రామ్మోహనరావు)**

పుణ్యభూమిలో
పురుడుపోసుకున్న అక్షరానికి
అమరఖండంలో
అమృతాభిషేకం
అక్కడ మారాం చేసిన పసితనం
ఇక్కడ మరను మరిపించే పనితనం
ఎన్ని రెక్కలు ముక్కలయితే
ఇక్కడికి రాగలం
ఎన్ని ఢక్కామక్కీలు తింటే
ఇక్కడ స్థిరపడగలం
ఇక్కడ అడుగుమోపిన
అరఘడియలోనే
అంటుకుంటుంది
నిన్నటి పరిమళాల నాస్టాల్జియా
ఎంత చక్కనిది అమ్మదేశం
ఎంత తీయనిది అమ్మభాష
ఎంత తీరైనది అమ్మ సంస్కృతి
చెరిగి పోనిది ఆ మధుర స్మృతి
ఇక్కడ వెలుగు చూసిన
కొలది సమయంలోనే
తగులుకుంటుంది
నేటి సంచలనాల న్యుమోనియా
నరనరాల్లో
ఆరని తీరని బెంగ
అయిపోతుంది
మనసు అదోవిధం గా
ఔను! అక్కడేం తక్కువ ?
వనరులున్నాయి
వనధులున్నాయి
ప్రకృతి కారుణ్యమా
పసగల్గిన విజ్ఞానం వున్నాయి

అంగట్లో అన్నీ వున్నా
ప్రగతి పస్తులుంటున్నది
సంకెళ్ళు పోయి
షష్టిపూర్తి జరిగినా
అమ్మకొంగు తడిసిపోతున్నది
నిన్నటి దాకా
మూతులు బిగియ కట్టి
పాలుపితుకుతున్నారని
గడసరి గొల్లల్ని నిరసించాం
ఇవాళ పోదుగునే కోస్తున్న
నాయక పుంగవుల్ని ఏమనకున్నాం
గొంతు తడవని
కడుపు నింపని
ఎండమావులు
మెరుస్తున్న
సంక్షేమాక్షరాల
శిలాఫలకాలు
నిర్భాగ్యుల
నిత్య కల్యాణానికి
అభయశ్రీ లై వేలాడుతున్న
వాగ్దానాల తోరణాలు
ప్రజాస్వామ్యం ఇప్పుడు
ప్రవచనం మార్చుకున్నది
నోట్లతో ఓట్లు ఓట్లతో సీట్లు సీట్లతో కోట్లు
ప్రజలకొరకు మాత్రం ప్రశాసన సభల్లో
సిగపట్లు నోటికొచ్చిన తిట్లు
విత్తనాలే కలుపు మొక్కలయితే
అదేం వ్యవసాయం ?
ఎన్నుకున్న వాళ్ళు ఏబ్రాసులయితే
అదేం ప్రజాస్వామ్యం
గీతానికి మాత్రమే పరిమితమయిన

సుజల సుఫల సస్యశ్యామల
సజల నయనాలతో నిలుచున్నది
వందేమాతరం
వందే మా తరం
మరో పక్క
ఎరుపెక్కిన అడవులలో దారితప్పిన
సోదరుల అపశృతిరాగాలు
దప్పికలేని కళ్ళెం వెయ్యని జవనాశ్వాల
కోలాహల శాలలు కళాశాలలు
యువతరం పెడదారులన్ని
రహదారులయ్యే ప్రమాదాలు
సామాజిక దేహానికి ఉలికిపాటు శకునాలు
ఆగని అవయవాల అంతర్గత కలహాలు
మూడు రంగుల మతమౌఢ్యాలు
చూస్తున్నాయి ముహూర్తాలు
జులుంని జపిస్తూ
చేస్తున్నాయి ప్రార్థనలు
రాధేయుని రథ చక్రమైంది
అశోకుని ధర్మచక్రం
రెపరెప లాడాలంటే
జండాకు
భయం పట్టుకుంది
అందుకే
గట్టిగా స్తంభానికి చుట్టుకుంది
స్వాతంత్ర్య సందర్భమైనా
సంక్రాతి సంబరమైనా
ఉత్సాహం ఉద్దెర పెడితే ఎలా?
ఉద్దేశ్యం ఉడిగిపొతే ఎలా ?
ఓ! నా ప్రవాస భారతీయమా
అమ్మ
అశ్రువుల్ని తుడువగలమా?

# తెలుగు సాహిత్యం పై రవీంద్రనాథ్ టాగూర్ ప్రభావం

డా. తన్నీరు కళ్యాణ్ కుమార్, తెనాలి (ఇండియా).

ఆధునిక సాహిత్యం ఆరంభం నుండి బెంగాలీ సాహిత్యం తెలుగు సాహిత్యం పై చూపిన ప్రభావం అపారం. బంకించంద్ర, రవీంద్రనాథ్ టాగూర్, బిభూతి భూషణ్, బందోపాధ్యాయ, మైకేల్ మధుసూదనదత్తు వంటి బెంగాలీ రచయితలెందర్నో తెలుగువారు తమ వారే అన్నం తగా అక్కున చేర్చుకున్నారు. ఈ రచయితలు తమ మాతృభాష బెంగాలీలో రాసి ఇంట గెలవడమే కాకుండా, తమ రచనలు ఎన్నో భాష ల్లో అనువాదమై రచ్చ కూడా గెలిచారు.

భారతీయ సాహిత్యాన్ని తమ రచనలతో సుసంపన్నం చేసిన ఆధునిక కవులలో గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూర్ ప్రముఖులు. రచయితగా, తత్త్వవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా, సంగీత వేత్తగా, మానవతామూర్తిగా చరిత్రలో నిలిచిపోయారు. కవిత్వం, వచనం, గేయం, నవల, నాటకం, కథ మొదలగు సమస్త సాహిత్య ప్రక్రియలు రవీంద్రుని చేతిలో కొత్త జీవాన్ని పొందాయి. రవీంద్రుని "గీతాంజలి" నోబెల్ బహుమతిని (1913) సాధించి భారతీయ సాహిత్యానికి అంతర్జాతీయ ఖ్యాతిని సముపార్జించి పెట్టింది. నోబెల్ బహుమతిని అందు కున్న మొట్టమొదటి ఆసియావాసి కూడా ఈయనే కావడం విశేషం. రవీంద్రుడు తన జీవితకాలంలో రచించిన మొత్తం పుస్తకాల సంఖ్య 237.

"సంధ్యాసంగీత్"(1882), "ప్రభాత్సంగీత్"(1882), "మానసీ" (1890)", "వసుంధర చిత్రా"(1896), "ఊర్వశి", "కల్పనా" "స్మరణ్"(1906), "చైతాని", "ఛబీ ఒగాన్" మొదలైన కవితలు రవీంద్రునిలోని భావుకతకు, సౌందర్యోపాసనకు, మార్మికతకు, వాత్సల్యపూరిత హృదయానికి నిదర్శనాలు. సామాన్యమానవుని సంఘర్షణ నుండి ఆత్మపరిశీలన, ఆత్మనివేదనల వరకు రవీంద్రుని కవితలో దర్శనమిస్తాయి. ఈయన కవిత్వంలో భావ, నాద సమ్మేళనం అపూర్వమైన అంశం. ప్రాచ్య, పాశ్చాత్య ఉత్తమ భావ సమ్మేళనంతో విశ్వమానవ సమ్మేళనంతో విశ్వమానవ సౌభ్రాత్ర భావాన్ని నొక్కి వక్కాణించిన ఆధునిక కవులలో రవీంద్రుడు అగ్రగణ్యునిగా వినుతింపబడినారు. రవీంద్రుని సాహిత్యంలో ఆయన గీతికా సాహిత్యం శిరోమణి వంటిది. ఇందులో ఈయన హృదయం ప్రతి పదంలోనూ స్పందిస్తుంది. ఈయన ప్రాణం ప్రతిశబ్దంలోనూ ప్రజ్వలిస్తుంది. ఇలాంటి గీతికా సంపుటాలే ఆయన వంగ "గీతాంజలి", "నైవేద్య", "ఖేయా" అనేవి. ఈ మూడింటిలోనివి కొన్నీ, మరో ఒకటి రెండు గీతాలను టాగూరే ఆంగ్లం లోకి అనువదించి "గీతాంజలి" అని పేరు పెట్టారు. ఇదే ఆయనకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన ఆంగ్ల "గీతాంజలి" ప్రపంచ సాహిత్యంలో నే ఇది గొప్ప రచన. "గీతాంజలి" కి నోబెల్ బహుమానం వచ్చినందు వల్ల గొప్పది కాలేదు. అది గొప్పదైనందునే బహుమానం వచ్చింది. ఈ కావ్యంలో సాహిత్య సౌరభానికి తోడు అంతర్ దృష్టి , జీవన సాధన అంతర్నిహితమై వున్నందునే అది గొప్పదైయినది. యుగయుగాల విశ్వ మానవుని మధుర సాధాన ఇందులో భాషా రూపాన్ని దాల్చింది. మానవుని క్రుంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమ భావంతో చూసి, శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం ""గీతాంజలి" లో ముఖ్యాంశం. ఈ కావ్యం తోనే టాగూర్ "విశ్వకవి" గా ఖ్యాతి కెక్కారు.

"గీతాంజలి" వెలువడిన తరువాత అన్ని దేశాల వారు, అన్ని భాషలవారు రవీంద్రుని రచనలు చదవడం ప్రారంభించారు. రవీంద్రుని రచనలు అనేక ప్రాంతీయ, విదేశీభాషలలోకి అనువాదం అయ్యాయి. దేశం లోని అన్ని ప్రాంతాల భాషా రచయితలు ప్రత్యక్షంగానో పరోక్షంగానో రవీంద్రుని రచనలను అనుసరించడం మొదలుపెట్టారు. "గీతాంజలి"(1910) రచన కాలానికి, రవీంద్రుడు నోబెల్ బహుమతి (1913) సాధించిన సమయానికి తెలుగులో భావకవిత్వం రాజ్యమేలుతోంది.

ఆంగ్లసాహిత్యంలోని "రొమాంటిసిజం" నాటి తొలి భారతీయవిద్యావేత్తలను బాగా ఆకర్షించింది. ఈ రొమాంటిసిజాన్ని తెలుగులో కాల్పనికవాదమని అనువదించుకున్నాం. కానీ కవిత్వానికి మాత్రం భావకవిత్వమనే పేరు స్థిర పడింది. భారతీయ భాషలలో మొదటగా బెంగాలీ సాహిత్యంలో కాల్పనికోద్యమం ప్రారంభమయింది. బెంగాలీ కవుల రచనల ప్రభావం వల్ల ఇతర భారతీయ భాషా సాహిత్యాల్లో కాల్పనికోద్యమం ప్రారంభమయింది. బెంగాల్ లో వచ్చిన భావ చైతన్యం తెలుగు రచయితలను బాగా

ప్రభావితం చేసింది. రవీంద్రుని యొక్క రచనల ప్రభావం తెలుగులో భావకవిత్వం పై అధికంగా ప్రసరించింది. భావకవులు భక్తి భావాలతో కూడిన కవితలు వ్రాసారు. పాశ్చాత్య కాల్పనిక కవుల్లోనూ భక్తిమార్మికత చోటు చేసుకున్నాయి. ఆంగ్లంలో కూపర్, బ్లేకు కవితల్లో ఈ భక్తి మార్మికత దర్శనమిస్తుంది. భారత వైష్ణవ భక్తిగీతాల్లో భగవంతుడు ఆలంబనగా ప్రణయం, విరహం తో కూడిన గీతాలున్నాయి. ఈగీతా లలో భక్తులు ఆత్మా,పరమాత్మల మధ్య కలయికను కోరుతూ ఆరాటం వ్యక్తం చేస్తారు. వైష్ణవ భక్తి గీతాల్లోని, సూఫీ భక్తుల కవిత్వంలోని మార్మికత రవీంద్రుని కవిత్వంలో సాక్షాత్కరిస్తుంది. ఈ మార్మికత్వ ప్రభావంతోనే టాగూర్ "గీతాంజలి" వంటి కవితలను సృజి యించారు. తెలుగు భావకవులు కూడా మార్మికత చేత ప్రభావితులైనారు. వేంకట పార్వతీశ్వర కవుల "ఏకాంత సేవ"లో మధుర భక్తి వుంది. ఈ కావ్యం రవీంద్రుని "గీతాంజలి" వంటిదని కృష్ణ శాస్త్రి అభిప్రాయం. వంగభాషకు రవీంద్రుని "గీతాంజలి" ఎట్టిదో తెలుగు భాషకు "ఏకాంత సేవ" అట్టిదని విమర్శకుల అభిప్రాయం.

కృష్ణ శాస్త్రి గారి 'మహతి' కావ్యంలో భగవద్భక్తి ప్రధాన వస్తువు. ఆయన రచించిన "కృష్ణ పక్షము" లోని 'పాప నాకాన్క' , 'అన్వేష ణము' గేయాల్లో భక్తిభావాలు, ఆత్మపరమాత్మల అన్వేషణన్నాయి. వైష్ణవం లోని మధుర భక్తి ప్రభావంతో భావకవులు ప్రేయసికి – తమకు ఒక దివ్యసంబంధాన్ని సృష్టించుకుని, సంయోగం కోసం ఆరాటపడుతూ విరహ కవిత్వాన్ని రచించారు. బసవరాజు అప్పారావు గారి 'గోపికా గీతములు' లో భక్తి మార్మికతలు వున్నాయి. కరుణశ్రీగారు 'ఉదయ శ్రీ ' లో చిత్రించిన 'రాధిక వేదన' కూడా ఇటువంటిదే. భావకవులు తమకు ఆప్తులైన వాళ్ళ మరణానికి తపిస్తూ, దుఃఖిస్తూ తమ ఆత్మవేదనను కవితలుగా రచించారు. ఈ కవితలను ఆంగ్లంలో ఎలిజీ అంటా రు. తెలుగులో ఈ కవితలకు స్మృతి గీతం, స్మృతి కావ్యం, శోకగీతం, శోక కావ్యమని పలు పేర్లు కలవు. ఆంగ్ల సాహిత్యం లోని బ్రౌనిన్గులా సెజియస్, టెన్నిసన్ "ఇన్ మేమోరియం' , అర్నాల్డ్ హెయిన్స్ గ్రేవ్ ప్రసిద్ధమైన స్మృతి కవితలు, రవీంద్రుడు కూడా బెంగాలీ భాషలో తన సతీ నిర్యాణానికి దుఃఖిస్తూ 'స్మరణ్' (1902)అనే స్మృతి కవితను వ్రాసారు. ఈ కవిత రవీంద్రుని హృదయ వేదనకు, ఆర్ద్రతకు ప్రతిరూపం. విశ్వనాధ వారి 'వరలక్ష్మీ త్రిశతి' , బాలాంత్రపు వెంకటరావు గారి 'విరహ గీతము' సతీ స్మృతి కావ్యాలు. బసవరాజు గారు తన కూతురి స్మృతితో 'నిర్యాణసుఖము' వ్రాయగా, నాయని వారు 'మాతృ గీతాలు' తల్లి స్మృతి తో వ్రాసిన గీతాలు, దువ్వూరి 'సోదరీ స్మృతి', అబ్బూరి 'సోదర స్మృతి' మొదలయినవి ప్రసిద్ధ స్మృతి కావ్యాలు.

ప్రాచీన కవులు స్త్రీల కచకుచ వర్ణనలు – సంభోగ శృంగారాలను వర్ణిస్తే, భావకవులు స్త్రీ ని ప్రేయసి గా ఆరాధన విశేషంగా చేసి పూజిం చారు. ప్రేయసిని దేవతగా, తాను భక్తునిగా చేసి కామవాసన లేని ప్రేమ కవిత్వాన్ని వీరు సృజియించారు. ప్రేయసికి – కవికి మధ్య ఆరాధ న తత్త్వమే చోటు చేసుకుంటుంది. అందులో భాగవత తత్త్వమే కానీ లౌకికం ఎమీ లేదు. రవీంద్రుని కొన్ని కావ్యాలలో ఇటువంటి తత్త్వమే గోచరిస్తుంది. రవీంద్రుని కావ్యఖండం లో 'ఊర్వశి' ని టాగూర్ సౌందర్యానికి ప్రతి రూపంగా అభివర్ణించారు. ఇట్లు టాగూర్ తాను వర్ణించిన ఊర్వశినే తానే వరించారు. ఆ అప్సర స్త్రీ సౌందర్యం లో తమని తామే మరిచిపోయారు. రవీంద్రుని కవిత్వంతో పాటు, బ్రహ్మసమాజం లోని ప్రేమతత్త్వ ప్రభావం కూడా తెలుగు కవులపై పడింది. తెలుగులో కృష్ణశాస్త్రి, నాయని, అబ్బూరి, వేదుల, అడవి బాపిరాజు, శివశంకరశాస్త్రి ప్రణయ కవిత్వం వ్రాసారు. కృష్ణశాస్త్రి గారి ఊహాప్రేయసి కూడా 'ఊర్వశే'. రవీంద్రుని 'ఊర్వశి' కి కృష్ణ శాస్త్రి 'ఊర్వశి' కి చాలా సారూప్య తలున్నాయి. కృష్ణ శాస్త్రి కూడా విశ్వ సౌందర్యానికి ప్రతీకగా ఊర్వశి ని సృష్టించారు. అట్లే నాయని – 'వత్సల' , అడవి బాపిరాజు –'శశికళ' మొదలగు కావ్యాలు రవీంద్రుని రచనా ప్రభావానికి లోనైన కావ్యాలని చెప్పవచ్చు.

'విశ్వకవి' గా మన్ననలందుకున్న టాగూర్ నవలా కర్తగా కూడా సుప్రసిద్ధులు. 'చోకర్ బాలి', 'నౌకాడుబీ'(1906), 'గోరా'(1910), 'ఘర్ బైరే', 'బౌఠాకూర్' మొదలగునవి ఆయన చే వ్రాయబడిన ప్రసిద్ధ నవలలు. 'చోకర్ బాలి' మానసిక సంఘర్షణ లను చిత్రించిన అపూర్వ రచనగా, 'నౌకాడుబీ' ఘటన ప్రధానంగా నిర్మించ బడ్డనవల. ఇది దేశంలోని కాల్పనిక వాదులనూ, భావ వాదులనూ బాగా ఆకర్షించింది. బుచ్చిబాబు వంటి రచయితలకు ప్రేరణ నిచ్చిన నవలలివి. వంగ దేశంలో వెల్లవెరిసిన సాంస్కృతిక



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN UNITED CONCORDIA Horizon. MetLife Aetna CIGNA
and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

వెరిసిన సాంస్కృతిక, ధార్మిక, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబింప జేసిన నవల 'గోరా'. ఈ నవల లోని వ్యభిచరింపని ప్రేమధర్మం విశ్వనాధ సత్యనారాయణ వంటి సాంప్రదాయ వాదిని సైతం ఆక ర్షించింది. కధానిక ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించిన మొదటి వంగీయుడే కాదు, మొట్టమొదటి భారతీయుడు కూడా టాగూరేనని కొందరు సాహితీ విమర్శకుల అభిప్రాయం. ఈయన కథలలో ఇతివృత్తం, రూపం, ఆకృతి వంటి అంశాలతో వైవిధ్యం ఉం టుంది. ప్రతి కథా అప్రయత్న శిల్పం తో, సొగసుగా పరిపూర్ణత తో విరాజిల్లుతూ ఉంటుంది. 'కాబూలీవాలా', 'రాం చరణ్', 'పోస్ట్ మాస్టర్' వంటి వైవిధ్యం గల పాత్రలను టాగూర్ తన కధల్లో ప్రాణం పోసారు. ఈయన కధలు అనేక భాషలలోకి అనువదించబడ్డాయి. రవీంద్రుని పాత్ర చిత్రణ, ఇతివృత్త వైవిధ్యం, కధా సంవిధానం అనేక మంది ఇతర భాషా కధకులకు మార్గ దర్శకమయింది.

రవీంద్రుడు వంగ ఛందస్సులో ఎన్నో నవ్య రీతుల్ని, ఎన్నో నూతన గతుల్ని సృష్టించారు. వంగ సాహిత్యంలో వ్యావహారిక భాషకు పట్టం గట్టిన మహానుభావుడు రవీంద్రుడు. టాగూర్ తన సాహిత్య ప్రారంభ దశలో అవ్యావహారిక శైలిని స్వీకరించి నప్పటికీ, క్రమంగా తరువాత కాలంలో తమ రచనలన్నీ వ్యావహారిక శైలి లోనే సృజియించారు. వ్యావహారికంలోని సజీవత్వం, గతిశీలతా గ్రాంధికంలో గోచరించక పోవడంతో ఇతర వంగ రచయితలు కూడా దీన్ని అనుసరించారు. వంగ రచయితలు మాత్రమే కాదు, వంగ దేశం తో సాహితీ సంపర్కం గల ఇతర ప్రాంతీయ రచయితలు కూడా ఈ వ్యావహారిక శైలిని తమ భాషల్లో ప్రవేశ పెట్టారు. ఈ విష యంలో తెలుగు వారు కూడా ముందడుగు వేసిన సంగతి సర్వ విదితమే. టాగూర్ సాహిత్య విమర్శనవ్యాసాలు 'సాహిత్య'- సాహిత్యేర్ పధ్'- 'సాహిత్యేర్ స్వరూప్' అనే మూడు సంపుటాలు బెంగాలీ లోను, 'పర్సనాలిటీ' (Personality) "ది రెలిజియన్ ఆఫ్ ఏన్ ఆర్టిస్ట్" అనే ఆంగ్ల వ్యాస సంపుటాలు ప్రకటితమయ్యాయి. రవీంద్రుడు తన విమర్శనా రచనలో ఏ ఇతర సాహిత్య విమ ర్శకులను అనుసరించలేదు. ప్రాచ్య, పాశ్చాత్య వైఖరులను మేళ వించిన నూతనవిమర్శనా విధానానికి శ్రీకారం చుట్టిన విమ ర్శకుడు కూడా టాగూరే కావడం విశేషం.

టాగూర్ చేసిన సృజనాత్మక రచనలు సాహిత్య విమర్శ కులకెందరికో వస్తువులైనాయి. తెలుగులో ప్రాచ్య, పాశ్చాత్య రీతు ల్ని మేళవించి సంయమనంతో విమర్శ చేసిన వారిలో ఆర్. ఎస్. సుందరం ముఖ్యులు. ఈయన రచించిన 'సాహిత్యంలో దృక్ప ధాలు', 'సమాజం – సాహత్యం', 'సాహిత్య నేపధ్యం' మొదలగు ప్రామాణిక విమర్శనా గ్రంధాల పై కూడా రవీంద్రుని ప్రభావం ఉందని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

ఆంధ్ర దేశపు రవీంద్రునిగా కీర్తింపబడే సూర్య దేవర సంజీవ్ దేవ్ పై టాగూర్ యొక్క ప్రభావం అపారమైనది. సంజీవ్ దేవ్ కూడా రవీంద్రునివలె కవి, తత్త్వవేత్త, చదువరి, చిత్రకారుడు కావ డం విశేషం. రవీంద్రుని తత్త్వ భూమిక, సౌందర్యోపాసన, కళా తత్త్వ దృష్టి, విశ్వమానవ దృక్పథం సంజీవ్ దేవ్ ను ఎంతగానో ప్రభావితం చేసాయి. సంజీవ్ దేవ్ చిత్రలేఖనంలోనూ, రచనల లోనూ రవీంద్రుని దృక్పథం స్పష్టంగా సాక్షాత్కరిస్తుంది.

రవీంద్రుడు గొప్ప మాతృభాషాభిమాని. ఈయన వంగ సాహి త్యంలోనూ, దాంతో పాటు భారతీయ సాహిత్యంలోను ఒక విస్తృత మైన విశ్వ జనీన దృక్పధాన్ని ప్రవేశపెట్టారు. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ రవీంద్రుని సాహితీ ప్రభావానికి లోనుకాని భార తీయ భాషా సాహిత్యాలు లేవని అనుట అతిశయోక్తి కాదు.

మాతృభూమి – మానవసంబంధాల పట్ల అచంచలమైన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగిన విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ స్థానం భారతీయ సాహితీ చరిత్రలో సుస్థిరం.











For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insuranc
offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

# మతసామరస్యము సాధ్యమా?

- డాక్టరు గవరసాన సత్యనారాయణ

అత్యధిక సైనిక బలమున్న అమెరికాదేశము ప్రపంచ వ్యాప్తముగా ఉన్న 'ఆల్ కైదా' మీద పోరు ప్రకటించిన విషయము మీకు తెలిసిందే! 'ఆల్ ఖైదా' వారు ఉద్రేకపూరితులైన ముస్లింలు. 'ఇన్ఫిడెల్స్' (Infidels) ను బలిగొంటే 'సేరుగా స్వర్గానికి పోతారు' అన్ననమ్మికతో 'ఆల్ ఖైదా' వారు అమాయకులను చంపుతున్నారు. అమెరికావారికి 'ముస్లింలు అంటే వ్యతిరేక భావం ఉంది' అని ముస్లిందేశాల ప్రజలు నమ్ముతున్నారు. అమెరికా సెక్యులర్ దేశమైనా, అమెరికా నేతలు అన్నిమతాలవారు సమానమని చెపుతున్న సమయములో, మాజీ భారతదేశాధ్యక్షుడు శ్రీ అబ్దుల్ కలాంగారిని, పేరుమోసిన భారతదేశ సినీనటులను, అమెరికా సందర్శకులుగా వచ్చిన సందర్భములో, అమెరికాదేశపు ఎయిర్ పోర్టు అధికారులు రూల్సుకి వ్యతిరేకముగా పరిశీలనచేసారు. ఈ సంఘటన వల్లన 'అమెరికాలోని అధికారులకు, పౌరులకు ముస్లింలమీద నమ్మకం పోయింది' అని తీర్మానించవచ్చు. ఇపుడు పాలస్తీనా, ఇస్రేల్ దేశాల మధ్య మతప్రాతిపదికపై యుద్ధము జరుగుతోంది. భారతదేశములో ముస్లిముల హిందువుల మధ్య పోరాటం పూర్వము నుండి జరుగుతోంది. మతసామరస్యము సాధ్యము కాని పక్షములో మరో ప్రపంచ యుద్ధము వస్తుంది. ఆయా దేశాల ప్రభుత్వాలు మతవాదుల ఆలోచనలను ఆచరణలో పెడుతున్నాయి. సౌదీఅరేబియా రాజ్యములో, ముస్లిములు తప్ప మరొకమతమువారు బహిరంగముగా పూజలు చేపట్టరాదు. 'ఇస్లామిక్ థియోక్రాటిక్ మొనార్కి' కి మచ్చుతునక సౌదీఅరేబియా. 'వాటికన్ సిటీ' ని క్రైస్తవదేశముగా పరిగణించవచ్చు. క్రైస్తవులు అధికసంఖ్యాకులుగా ఉన్నదేశాలు క్రైస్తవమతాన్ని, కాంబోడియా, భూటాన్ దేశాలు బౌద్ధమతాన్ని, అరబ్ దేశాలు ఇస్లాం మతాన్ని'అఫీషియల్ రెలిజియన్' గా స్వీకరించాయి. 'యూదుమతము, ప్రజాతంత్రము' కలసి ఉన్నది' గా ఇస్రేల్ దేశము ప్రకటించింది.

**మతమంటే?** : మానవాతీతమైన శక్తి ఉందని, ఆ శక్తిపేరే 'దేవుడు' అని నమ్మేవారు చాలమంది ఉన్నారు. వారిని ఆస్తికులు అంటారు. 'దేవుడు లేడు' అనేవారు నాస్తికులు. సింధునాగరికత (క్రీస్తుకి పూర్వము మూడు - రెండు మిలియన్ సంవత్సరాలు) గురించి లభించిన ఆధారాల ప్రకారం, 'హిందూమతం' అతి ప్రాచీనమైనది. హిందువులకు దేవతలు 'ముక్కోటి' అని చెప్పినా, 33 దేవతలు మాత్రమే ఉన్నారని పురాణాలు చెపుతున్నాయి. 'బ్రహ్మ, విష్ణు, మహేశ్వర్లు' ముగ్గురే ఆదిదేవతలని నమ్మేవారు ఉన్నారు. 'దేవుడు నిర్గుణుడు' అని శంకరాచార్యులు (అద్వైతమతం) సెలవిచ్చారు. హిందువులు బహుదేవతలను పూజిస్తారు. బహుళ దేవుళ్ళను పూజించే మతస్తుల నమ్మకమునకు విరుద్ధముగా 'దేవుడు ఒకడే' అని యూదుమతస్తులు, క్రైస్తవులు, మహమ్మదీయులు నమ్ముతారు. 'మానవులు ఊహించని విధముగా దేవుడు ఉంటాడని, ప్రతిమానవుడు దేవుని ప్రతిరూపం' అని యూదులు నమ్ముతారు. మతగ్రంధము 'తోరా'లో సూచించిన 13 సూత్రాలు యూదులమతానికి ప్రాతిపదిక. 'దేవుని కుమారుడు జీసస్, దైవసంభూతుడు, మానవమాత్రుడు, మానావళిని సంరక్షించేవాడు' అని క్రైస్తవులు నమ్ముతారు. 'దేవుడు ఒకడే, ఆయన దూత మహమ్మద్' అని నమ్మేవారు, రోజుకి 5 సార్లు ప్రార్ధన, ఆదేశించిన దాతృత్వము, రంజాన్ నెలలో ఉపవాసము, మెక్కాకు హాజ్ యాత్ర చేయువారు మహమ్మదీయులు. ప్రపంచములో జోరాస్ట్రియన్ మతం, సిక్కులమతం, జైనమతం, తావోమతం, కన్ఫుసియస్ మతం మొదలగు మతాలు చాలా ఉన్నాయి.

**మతం ప్రాతిపదికగా యుద్ధాలు:** మతాల పేరుచెప్పి మనుషులను హింసిస్తున్నారు, చంపుతున్నారు. గతచరిత్ర ఇందుకు నిదర్శనం. 'నీకు శాంతి లభించుగాక!' అని పలకరించే ముసల్మాన్లు, యుద్ధసమయములో దొరికిన ఖైదీల ప్రాణం తీయటమో లేక మతం మార్చుకుని ముసల్మాన్ గా మారినవారికి ప్రాణభిక్ష పెట్టటమో చేస్తున్నారు. మహమ్మద్ మతాన్ని నమ్మినవారిని 'నమ్మకస్తులు' అని, నమ్మనివారిని 'అపనమ్మకస్తులు (ఇన్ఫిడెల్స్)' అని ముసల్మాన్లు రెండుగా




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

విభజించారు. ఆల్ కైదావారు అపనమ్మకస్తులపై యుద్ధాన్ని ప్రకటించి, జీహాద్ పేర, అమాయకుల ప్రాణాలను తీస్తున్నారు. 'పవిత్రమైన నెలలు గడిచిన తరువాత బహుదేవతలను నమ్మేవారిని (Polytheists) చంపండి ...' (http://quran.com/9/5) అని, 'ఎవరైతే అల్లా పేరు చెప్పి జీవితాన్ని అర్పిస్తారో (http://quran.com/4/74) వారికి పరలోకములో గొప్ప బహుమతి లభిస్తుంది' అని ఖురానులో రాసి ఉంది. ఉగ్రవాదులు (ముస్లిం టెర్రరిస్టులు) కురాన్ లో చెప్పిన విధముగా ప్రవర్తిస్తున్నారు అని గ్రహించాలి. ఈనమ్మకముతోనే ఘజని, ఘోరిలు భారతదేశముపై దండెత్తినపుడు లక్షలకొలది హిందువులను చంపారు. "ఉగ్రవాదులు పాకిస్తాన్ దేశాన్ని కేంద్రముగా చేసి, రెండు లక్ష్యాలను సాధించాలని ప్రయత్నం చేసారు. మొదటిది, ప్రపంచములో ఉన్న ముస్లింలు అందరు (Ummah) ఒకే రాజ్యం (Caliphate) క్రిందకి రావాలని, రెండవది: పాశ్చాత్య, ఇస్లాం నాగరికతల మధ్య పోరు జరగాలని వీరి ఆశయం. ముస్లిం సోదరుల మధ్య జరుగుతున్న పోరును (ఇరాక్) వీరు మర్చిపోయారు" అని మాజీ పాకిస్తాన్ ప్రధాని బెనజీర్ భుట్టో 'రికన్సియలేషన్' అనే పుస్తకములో రాసారు.

'టెన్ కమాండ్మెంట్స్' క్రైస్తవులకు వర్తిస్తాయి. 'నీవు హత్య చేయ రాదు' అని బైబుల్ లో ఉంది (Exodus 20:1-17 and Deuteronomy 5:4-21). దీనికి విరుద్ధముగా క్రైస్తవ సైనికులు యుద్ధములో పాల్గొన్నారు, పాల్గొంటున్నారు. క్రూసేడ్ పేరన ముస్లింలకు క్రైస్తవులకు మధ్య చాల యుద్ధాలు జరిగాయి. యూదులు నోవా సంతతి. వారు (Noahide) నమ్మే సూత్రాలు తాల్ముడ్ లో ఉన్నాయి. 'విగ్రహారాధన చేయరాదు, హత్య చేయరాదు, దొంగిలించరాదు, చేయకూడని లైంగిక సంబంధం పెట్టుకోకూడదు, దైవనింద చేయరాదు, జీవమున్న జంతుమాంసము తినరాదు, న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలి' - ఇవీ యూదులు నమ్మే సూత్రాలు. హిందువుల గ్రంధము భగవద్గీత. అందులో 'ఏ పనిచేసినా భగవంతునికి అర్పించి, చేసిన పనినుండి ప్రతిఫలం ఆశించకూడదు' అని శ్రీకృష్ణ పరమాత్ముడు యుద్ధరంగములో చలనములేని అర్జునుడకు ప్రభోధము చేసాడు. 'యుద్ధములో చనిపోతే స్వర్గానికి చేరుకుంటావు' అని కూడ భగవద్గీతలో ఉంది. హిందువులు యుద్ధాన్ని నిరసించలేదు. కాని హిందూమతంలో ధర్మాన్నిబట్టి ప్రవర్తించాలని ఉంది. 'ధర్మో రక్షిత రక్షితః' (ఎవరైతే ధర్మాన్ని రక్షిస్తారో వారిని ధర్మం రక్షిస్తుంది) అని హిందువులు నమ్ముతారు.


This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

వ్యాసమహర్షి చెప్పిన దాని ప్రకారం పంచ మహాపాతకాలు (చేయరానివి) ఇవి: బ్రాహ్మణ హత్య, సురాపానం, బంగారాన్ని దొంగిలించుట, గురుపత్నితో లైంగిక సంబంధం, వీటిని సమర్థించుట. 'భ్రూణ హత్య, గోహత్య హత్య చేయరాదు' అని కూడా హిందువులు నమ్ముతారు. బౌద్ధమతస్తులు అధికంగా ఉన్న దేశాలు కంబోడియా, వియత్నాం, యుద్ధములో పాల్గొన్నాయి.

'హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ అఫ్ గవర్నమెంట్' కు చెందిన మోనికా డఫ్ఫి టోఫ్ట్, 'యూనివెర్సిటీ అఫ్ నోటర్ డేం' కు చెందిన డేనియల్ ఫిల్పోట్, 'జార్జిటౌన్ యూనివెర్సిటీ' కి చెందిన తిమోతి శామ్యూల్ షా గార్లు కలసి రాసిన ' గాడ్ సెంచరీ' అనే పుస్తకములో, ఈ శతాబ్దం భగవంతునికి చెందినదని, మతాధికారులు చెప్పినట్లు నడుచుకునే రాజకీయనాయకులు ఉన్నఈ శతాబ్దంలో శాంతి జీవనం చేయాలి అంటే 'దశసూత్రాలను' పాటించాలి అని చెప్పారు. దశసూత్రాలలో మొదటది: మతము పేరుతో పోరాడేవారు ఉన్నారని గ్రహించాలి. రెండు: ప్రైవేటు రంగానికే మతఛాందసులు పరిమితమవుతారని అనుకోకూడదు. మూడు: మతఛాందసులు ప్రజల జీవితాలలో చొరబడి రాజకీయమార్పులు తీసుకుని వస్తారు. వస్తారా, రారా అన్నది ప్రశ్న కాదు, ఎప్పుడు , ఎలా వస్తారు అన్నదే ప్రశ్న. నాలుగు: మతఛాందసుల ప్రభావము పెరిగితే, మతరాహిత్య (secular) సమాజము రాదు. ఐదు: మతఛాందసుల ప్రభావము పెరుగుతుంది కాని తరుగదు. ఆరు: కొన్ని ప్రభుత్వాలు మతాన్ని ప్రజల జీవితం నుండి వేరుపరచాలని ప్రయత్నం చేస్తాయి, కాని ఆ ప్రయత్నాలు వ్యర్థం. ఏడు: ఎక్కువగా ప్రభుత్వాలు మతవాదులను స్వతంత్ర శక్తులుగా గుర్తిస్తాయి. కారణం వాటి ఉనికి వల్లన సాంఘిక, రాజకీయశక్తుల బలం పెరుగుతుంది. తొమ్మిది: మతశక్తుల ప్రభావాన్ని గుర్తించకుండా, వాటిని అణచివేయటమో, లేదా నియంత్రించటమో చేస్తే మతరాజకీయాలు జాడ్యమై, ఉగ్రవాదాన్ని(terrorism) లేదా అంతర్యుద్ధాన్ని లేవతీస్తాయి. పది: ' విదేశాంగ విధానములో 'మతశక్తులకు స్వతంత్రాన్ని ఇవ్వటం' ఒక మంచి వ్యూహము (స్ట్రేటజి)' అని గమనించాలి. ఏ మతశక్తులు ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటాయో, మానవ విలువలను గుర్తిస్తాయో వాటిని మనం బలపరచాలి.

**భిన్నమతాలవారైనా సహజీవనం చేయగలరు:** చరిత్రను తిరగవేస్తే యూదులు ప్రక్కన ముసల్మానులు, ముసల్మానుల ప్రక్కన క్రైస్తవులు, క్రైస్తవులు ప్రక్కన హిందువులు సహజీవనం చేసినట్లు తెలుస్తున్నది. ఆయా మతగ్రంథాలలో అన్యమతస్తులను గౌరవముగా చూడమని రాసి ఉంది.

**'మతం' అనేది లేకుంటే? :** దేవుణ్ణి నమ్మనివారిని 'నాస్తిక మతానికి చెందినవారు' (Atheists) అని అంటారు. దేవుణ్ణి నమ్మే మతాలతో వారికి సంబంధం లేదు. అమెరికను సుప్రీమ్ కోర్ట్ వారు 'ఫస్ట్ అమెండ్మెంట్' ప్రకారం, నాస్తికులను 'నాస్తిక మతానికి' చెందినవారుగా పేర్కొన్నారు. అమెరికను సుప్రీమ్ కోర్ట్ వారు (Wallace v. Jaffree, 472 U.S. 38 - 1985) ఇచ్చిన తీర్పు ప్రకారం ... 'ఫస్ట్ అమెండ్మెంట్' లో, "వ్యక్తి ఏ మతాన్ని అయినా ఎంచుకోవచ్చు, లేదా ఏమతాన్నైనా స్వీకరించకపోవచ్చు." మతమనేదే లేకుంటే మతప్రాదిపతికపై యుద్ధాలు జరగవు. సేం హేరిస్ (Sam Harris) గారు రాసిన 'ది ఎండ్ ఆఫ్ ఫెయిత్' (The End of Faith) అన్న పుస్తకంలో "మతాలరోజులు దగ్గర పడ్డాయి. ఎంత తొందరగా ఈ నిజాన్ని గుర్తించగలమో దాని బట్టి నాగరికత మనుగడ ఉంటుంది" అని రాసారు.

**మతసామరస్యము:** మతమే ప్రాతిపదికగా ఏర్పడిన దేశాలలో తప్పిస్తే, మతాలమధ్య సామరస్యము సాధ్యము. ఈ వ్యాసకర్త మలేసియా దేశాన్ని సందర్శించినపుడు, తెలుగువారి నాయకుడు 'మలేసియా దేశములో అన్ని మతాలవారు ఒకరినొకరు గౌరవించుకుంటున్నారు' అని చెప్పారు. రైళ్ళలో, బస్సులలో హిందూ స్త్రీలు బొట్టుపెట్టుకుని, చీరకట్టుకుని మలేసియాలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అమెరికాలో, బొట్టుతో, చీరతో హిందూస్త్రీలు దేవాలయాల్లో మాత్రమే కనిపిస్తున్నారు. మతరహిత (సెక్యులర్) దేశాలైన భారతదేశము, అమెరికాలలో అన్ని మతాలవారు నివసిస్తున్నారు. భారతదేశములో 121 కోట్ల ప్రజలు ఉంటే అందులో 34.96 కోట్లు (18.9%) ముస్లింలు ఉన్నారని, అమెరికాలో 26 లక్షల ముస్లింలు (0.8 శాతం) ఉన్నారని తేలింది. పాకిస్తాన్లో జనాభా మొత్తం 19 కోట్ల రెండు లక్షలు, అందులో 18.17 కోట్లు ముస్లిములు ఉన్నారు. అన్ని మతాలవారు శాంతిగా బ్రతకాలి అంటే హింసాపూరితులైన మతవాదులను అందరు నిరసించాలి. ఆయా మతస్తుల ఆర్థిక, సాంఘిక పరిస్థితులను గ్రహించి, తగిన కార్యక్రమాలను ఆచరణలో పెట్టినపుడే ఉగ్రవాదం తగ్గుతుంది. బెనజీర్ భుట్టో 'రికన్సియలేషన్' పుస్తకములో "చిక్కులులేని, స్పష్టముగా కంటికి కనిపించే కార్యక్రమాలతో, మధ్యవర్తులు లేకుండా, ప్రజలకు అత్యవసరమైనవి సమకూర్చాలి. అప్పుడే ఉగ్రవాదాన్ని అదుపులో ఉంచవచ్చును" అని చెప్పింది. 'మతసామరస్యము సాధ్యము ' అని చెప్పే సూత్రమిది.

గతచరిత్ర ఏమి చెప్పినా, పొరుగున ఉన్న ముస్లిందేశం శాంతికి భగ్నం కలిగించినా లెక్కచేయక, మతసామరస్యమే ప్రాతిపదికగా, భారతదేశప్రజలు శాంతికాముకులై, అగ్రరాజ్యాల సరసన భారతదేశాన్ని నిలబెట్టాలి.

**References:**


http://en.wikipedia.org/wiki/Freedom_of_religion_in_Saudi_Arabia
http://wiki.answers.com/Q/Which_countries_have_Christianity_as_their_official_religion
http://en.wikipedia.org/wiki/State_religion
http://www.sacred-texts.com/time/origtime.htm
http://www.britannica.com/EBchecked/topic/266312/Hinduism
http://en.wikipedia.org/wiki/Christianity
The Guide for the Perplexed - a book by Moses Maimonides, Translated by M. Friedlander, Dover Publications, Inc., New York.
http://www.chabad.org/library/article_cdo/aid/332555/jewish/Maimonides-13-Principles-of-Faith.htm
http://www.unitedstatesatheists.com/cgi-bin/page_display.cgi?page_nav_name=atheism101fK5
The Atheist's Bible: The Most Dangerous Book that Never Existed. Georges Minios; Translated by Lys and Weiss; The University of Chicago, 60637. 2012.
http://www.ied.info/books/why/the-1300-year-battle-between-christians-and-muslims.
http://www.hindunet.org/hindu_history/modern/moghal_atro.html
The Complete Guide to Killing Non-Jews.
http://www.informationclearinghouse.info/article24006.htm
Peace Be Upon You: Fourteen Centuries of Muslim, Christian, and Jewish Conflict and Cooperation (Vintage) by Zachary Karabell (Mar 11, 2008)
http://en.wikipedia.org/wiki/Demographics_of_Pakistan
Reconciliation: Islam, Democracy, and the West: Benazir Bhutto. Harper Collins, 2008.
http://www.atheism-analyzed.net/Ethics.htm
God's Century: Resurgent Religion and Global Politics. Monica Duffy Toft, Daniel Philpott, Timothy Samuel Shah. W.W.Norton and Co., New York. 2011
The End of Faith: Religion, Terror, and the Future of Reason. A book by Sam Harris, W.W. Norton and Co., 2004.


ఒక యువకవి ఓ సారి కవి సామ్రాట్ విశ్వనాథ వారిని చూడటానికి వచ్చాడు. అరుగు మీద కూర్చుని, ఆవకాయకి మామిడి కాయలు తరుగుతున్న విశ్వనాథ వారు లేచి తుండు గుడ్డతో మొహం తుడుచుకుంటూ, "నా మొహం లో ఏవుందయ్యా , ఇదిగో ఈ మామిడికాయలు నాలుగూ తరుగు" అని కత్తి చేతికిచ్చారుట. తను ఆరాధించే కవి సామ్రాట్ ఆ సామాన్యం గా కనిపిస్తున్న వ్యక్తే నని తెలిసి ఆ కుర్ర కవి తెల్లబోయాట్ట. పసిడికి పై మెరుగులేలా? అంటే ఇదే కాబోలు.

**BALACHANDAR JAYARAMAN**
**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

# మరొక్కసారి...

**భావరాజు భారతి**

ఈమధ్య నాట్య ప్రదర్శనం, పాట కచేరి, బడి వార్షికోత్సవము, టీవీ లో చూసిన చలనచిత్ర బహుమతుల ప్రోగ్రాంలో నూ, చివరకి పెళ్లి రిసెప్షనులో కుడా, వేదికనెక్కిన ప్రతీ emcee (master of ceremonies, MC) కార్యక్రమం మొదలు నుండి చివరిదాకా, మైక్ పట్టుకొని అనే ఒక వాక్యం నాకు పదేపదే వినిపించడంతో మీకందరికీ చెప్పి, నాకేనా, మరి మీకు కూడా ఇల్లానే అనిపిస్తోందా అని తెలుసుకోవాలని, కొంత ఉపశమనం కోసం మాత్రమే కాకుండా నాలాగే మీరూ అనుకుంటూ వుండివుంటారనుకుంటూ మీ ముందుకొచ్చాను. ఇంతకీ emceeగారు పదేపదే అనే ఆవాక్యం ఏమంటే "మరొక్కసారి చప్పట్లు కొట్టండ"ని మనకి అర్ధమయ్యేలా తనే మొదలెట్టి చప్పట్లు కొట్టడం. ఇది ఒక్క తెలుగువారే కాదు అన్నీ భాషల్లోనూ వినిపిస్తూనే వుంది. ఎన్నిసార్లు మనం ఇంగ్లీషులో "One more time .. let us give a big hand", "Let us put our hands together one more time!" లేదా "Let's make some noise!" అనడం వింటూనే ఉన్నాం. జరిగిన ప్రతీ కార్యక్రమంలోను ప్రేక్షకులు తమకి మనస్సుకి ఆహ్లాదానిచ్చిన సమయంలోనూ, ఆ అంశం ముగిసిన వెంటనే తమ సంతోషం తెలుపుతూ కొట్టిన కరతాళధ్వనులు పూర్తవగానే emcee "మన కళాకారునికి మరొక్కసారి చప్పట్లు" అనడం, ప్రేక్షకులంతా ప్రక్కవాళ్ళతో మాట్లాడుతోనో, సగం సీటులోనుండి లేవబోతుకుడా వారి చెవులకి వినబడిన మాట ప్రకారం చప్పట్లు కొట్టడం నాకు ఆశ్చర్యాన్నిస్తుంది. అసలు నిజంగా చూసినది, విన్నదీ అందరికి చాలా నచ్చేసిందా లేక చప్పట్లు మళ్లి కొట్టకపోతే ఆ emcee గురించి బాగా మాట్లడగల నేర్పరులో, కాదో అన్న అభిప్రాయం తెలుపుతున్నామా అనికూడా అనిపిస్తుంది. ఇంతకీ master of ceremonies ఆ మాటలని పదేపదే అనడంలో అంతరార్ధ మేమిటా అని ఆలోచించా ఈమద్యనే. ప్రేక్షకుల మెళకువలని ప్రశ్నిస్తూన్నట్టా, లేక అప్పుడే ప్రసంగించిన వక్తకి లేదా పాట పాడిన గాయనీగాయకులకి లేదా


## RDS Service Center

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

*Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.

# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

| | |
|---|---|
| 2 Lincoln Highway, Suite 302 | 81 Veronica Avenue, suite 201 |
| Edison, NJ 08820 | Somerset, NJ |

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations


నాట్యం ప్రదర్శించిన కళాకారులకి "ప్రేక్షకులారా మీరు తగిన అభినందన ఇవ్వలేదని" హెచ్చరిస్తున్నాడా అని. ఆ వేదిక మీద కార్యక్రమం ముగిశాక, "మరొక్కసారి..." అని వినిపిస్తే ఆ కళాకారులకి మరీ అడిగి అభినందనలు తెచ్చుకున్నట్ట నిపిస్తుందేమోనని నా అనుమానం. అసలు emcee ఆలోచించి అన్న మాటేనా అని సదేహం కూడా వస్తుంది. ఇంకొకటి మీరంతా గమనించేవుంటారు. ప్రోగ్రాం లో ముఖ్యంగా, సినిమా పాటలు పాడే ప్రొఫ్ఫెషనల్ సింగర్స్ కూడా పాట మొదలుపెట్టక ముందే, ప్రేక్షకులని ఒక ప్రక్క అభిమానులంటూనే, మీరెంత గట్టిగా చప్పట్లుకొడితే మాకంత సంతోషం. చప్పట్లతో మీకు మా పాటలు అంత నచ్చాయని తెలియడమే కాకుండా అదేమాకు సూచన, దాంతో మరింత పాడాలనిపిస్తుందని అడగడం ఏం బాగుంది అనిపిస్తుంది. మనస్పూర్తిగా బాగా పాడుతున్న కళాకారులకు సహజంగానే సభలో ప్రేక్షకుల చప్పట్లు గట్టిగా వినిపిస్తాయి కదా!

ఈ మధ్య వెళ్ళిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిని వేదిక మీదకు ఆహ్వానించి, వారు రాగానే కరతాళ ధ్వనులతో emcee అందరినీ సంబోధిస్తూ, వారికి పూలగుచ్చానిచ్చారు. వెంటనే మరొక్కసారి మేమంతా చప్పట్లుకొట్టాము. అంతవరకు చాలా సహజంగా అనిపించింది కార్యక్రమం. ముఖ్య అతిధి గురించి మొదటిసారి అందరికి పరిచయం చేస్తూ చాలా గొప్ప విషయాలు చెప్పి, ప్రేక్షకులకేసి చూస్తూ "మనమంతా నుంచుని మరీ చప్పట్లుకొట్టమని" మైక్ లో గట్టిగా చెప్పడంతో మేమంతా లేచి నిలబడ్డాము. వెంటనే అనిపించింది, ఆ అతిధి ఏమనుకున్నారో, కనీసం ఆ emcee చేతితో లేవండనే సైగ చేస్తే బాగుండేదేమో, మైక్ లో చెప్పేకన్నా అనిపించింది.

ఈ మధ్యనే మన తెలుగు టి.వీ. లో సితార్ కచేరీ ఒకటి చూసాను (విన్నానుకుడా!). కచేరీ బ్రహ్మాండంగా జరిగింది. ప్రేక్షకులంతా చాలాసేపు చప్పట్లతో కచేరీ జరిపిన కళాకారుని అభినందించారు. తీరా అందరూ కూర్చున్నాక ఎనౌన్సర్ మైక్ లో "everybody please give our great artist a standing ovation" అనడం వెంటనే హాలులో అందరూ నిలబడి మరొక్కసారి చప్పట్లతో ఎనౌన్సర్ ని తృప్తిపరచారు. కళాకారుడు "Thank you for the standing ovation" అన్నారు. నాకు వెంటనే గుర్తొచ్చినదేమంటే, ఇక్కడ టి.వీ. లో అప్పుడప్పుడు live ప్రోగ్రాంలలో ప్రేక్షకులకి ఏ సందర్భంలో చప్పట్లు వినిపించాలో ఆ సమయానికి "applause" sign చూపడం, వెంటనే గట్టిగా కరతాళధ్వనులు వినిపించేస్తాయి. అదొక పద్ధతని నవ్వుకుంటూ వుంటాను. నవ్వురాకపోయినా కొన్ని టి.వి. షోస్ లో ముందు

గా రికార్డ్ చేసిన గలగల చప్పట్లకన్నా నయమే కదా! ఈమధ్య SP బాలుగారు "పాడుతా తీయగా" కార్యక్రమంలో, వచ్చిన అతిధి గురించి చెబుతూ "మరొక్కసారి" అనగానే సభికులు వారి మాట పూర్తి కాకుండానే చప్పట్లు కొట్టడం మొదలవుతూనే వారు, "మరొక్కసారి" అంటే చప్పట్లకోసం కాదనీ వారి ఉద్దేశ్యంలో మరొక్కసారి ఆ అతిధిని మనసారా ప్రశంసిస్తున్నానని విశదీకరించారు. అప్పుడు కొట్టచ్చు చప్పట్లు. అమెరికాలోకూడా కొంతవరకు కార్యక్రమాలు ఇలాగే జరుగుతున్నా, ఫార్మల్ గా జరిగే వాటిల్లో మాత్రం ఇంకా పాత పద్ధతి కనిపిస్తూనే వుంది. ఉదాహరణకు, ఈ మధ్యనే అమెరికాలో చూసిన బ్రాడ్వే షో ముగింపు గుర్తుకొచ్చింది. ప్రదర్శన పూర్తవగానే తెర మూయడం, వెంటనే ప్రేక్షకులు నిలబడి గట్టిగా కరతాళ ధ్వనులతో తమ సంతోషాన్ని తెలియబర్చారు. వెంటనే తెర తీయడం, ఆ వెనుక కళాకారుల పరిచయంతో తెర తిరిగి మూయడం జరిగింది. నిలబడి వున్న ప్రేక్షకులు మరింత గట్టిగా చప్పట్లతో తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. మళ్లీ మళ్లీ వినబడ్డ చప్పట్ల వర్షం తో కళాకారులని మరొక్కసారి చూడాలన్న కుతూహలం తెలుసుకొని తెర మరొక్కసారి తెరుచుకోవడం, మళ్లీ కళాకారులంతా ప్రేక్షకులకి వంగి తమ ధన్యవాదాలనందిచడం జరిగాయి. ఈవిధంగా మొత్తం మూడు సార్లు, పది నిముషా లపాటు ఆగకుండా చప్పట్ల శబ్దాలతో చెవులు రింగు మన్నాయి. ఎవ్వరి ప్రోద్బలం లేకుండానే! ఇల్లా చెప్పుకుపోతుంటే మరొక్క విషయం చెప్పాలనిపిస్తోంది. అమెరికాలో సంగీత కచేరి (formal music concert) కెళ్ళిన వాళ్ళకి తెలిసిందే. కళాకారుడు వేదికపైకి రాగానే ప్రేక్షకులు చప్పట్లతో ఆహ్వానిస్తారు. కళాకారుడు, ఆర్కెస్ట్రా, కండక్టర్ ని అనుసరిస్తూ జరిపిన కచేరి నిశ్శబ్దంగా వింటారు జనం. కచేరి పూర్తవగానే ఒక్కసారిగా హర్షధ్వానాలతో హాలంతా ప్రతిధ్వనిస్తుంది. ఆ తరువాత వచ్చిన వారంతా లేచి వెళ్ళిపోతారు నిశ్శబ్దంగా. పైన చెప్పిన బ్రాడ్వే షో లోనూ, మ్యూజిక్ కాన్సర్ట్ లోనూ చప్పట్లు కొట్టమని పదేపదే చెప్పకుండానే ప్రేక్షకులు మనస్ఫూర్తిగా కరతాళ ధ్వనులతో కళాకారులని మెచ్చుకొంటారు. ఈ మధ్య పెద్ద తెలుగు సినిమా సంగీత కార్యక్రమమనికి వెళ్ళినప్పుడు ఎం.సీ. గారు వచ్చిన వేలాది ప్రేక్షకులనుద్దేసించి ఆ తన్మయత్వంలో, ఇల్లాంటి ప్రోగ్రామ్ కి రాగలిగిన అదృష్టం వచ్చిన మీకు మీరు మరొక్కసారి చప్పట్లు కొట్టుకోవాలన్నారు. అంతకన్నా పారవశ్యంలో వున్నా ఆ జనాభా హాలు అదిరిపోయేలా చప్పట్లు కొట్టుకున్నారు. ఆ హాలులో ఆ మాటలకి స్పందించనిది నేను మాత్రమే అనిపించింది. ఇంతకీ ఈ నాటి MCలు ప్రేక్షకులని "మరొక్కసారి ...." అని చెప్పేముందు ఆ వాక్యం అనవలసిన అవసరం, సమయం గురించి ఆలోచించి అనాలని నా కోరిక. సరే అయితే ఇంక మరి వుంటాను

**అబ్బే! మీరు చప్పట్లు కొట్టనవసరం లేదు!**


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

475 Jersey Avenue, New Brunswick, NJ 08901

Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone & Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

## VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

---

## త్యాగరాజ కీర్తనలు – గేయం

- మనోహర భోగా

త్యాగరాజ కీర్తనలు
శ్రుతి తో ధ్రుతితో
అందం గా ఆనందంగా
నే పరవశించి
పాడనా….!
త్యాగరాజ కీర్తనలు
పరవశించి పాడనా


నే పాడనా…..!
ఆ కీర్తనలు
సోయగాలు అద్దుకున్న
తెలుగు నుడికారాల
ఒంపుసొంపుల
వయ్యరాలు
మనసులు లాలింప

మధురమైన కీర్తనలు
సుమధురమైన
మేలుకొలుపులు
ఆ-ఆ-ఆ-ఆ-ఆ
ఆ కీర్తనలు
సస-రీరీ-గగ-మమ-
లల

సరిగమల సంకీర్తనల
కోలము
త్యాగరాజ కీర్తనములు
శ్రుతి తో
ధ్రుతితో
అందము గా
ఆనందము గా

నే పరవశించి
పాడనా….!
త్యాగరాజ కీర్తనలు
నే పరవశించి పాడనా
నే పాడనా…..!

---







## పాడరే స్వాతంత్ర గీతిక

\- దూపాటి శేష కుమారాచార్యులు

పాడరే స్వాతంత్ర గీతిక
ఎలుగెత్తి త్రివర్ణ పతాకకు
పాడరే  వందేమాతరం గీతిక
ఎగిరిన జెండాకు నమస్కరిస్తూ
పాడరే
మమతల కోవెలలో
శుభోదయ సుప్రభాత గీతిక

సస్యశ్యామల గీతం లో
పడిన రక్తపు చుక్కలను
చూస్తూ బాధ పడే భూమాత
కన్నీళ్ళు తుడుస్తూ పాడరే
ఆంగ్లేయుల అరాచకాలకు
పులుస్టాపు పెట్టాము కానీ
ఇప్పటి అరాచక శక్తులను

బాధలకు ఓర్వని తల్లిని
బుజ్జగిస్తూ పాడుదాం
ఆంగ్లేయులు
చూపిన బాటలో
అభివృద్ధి జేస్తూ
పయనిద్దాం
దేశాభివృద్ధికి

పాటు పడదాం
ఆగష్టు 15 పండుగ
జరుపుకుందాం
సరిహద్దులలో
కంటికి రెప్పలా
తల్లిని కాపాడే సోదరులకు
జోహార్లు తెలుపుదాం

---

## మెరుపులు

\- పాంచజన్య (ఎం. వీరేశ్వర రావు)

సిరిసిల్ల
పేరుకే సిరి
ఊరంతా ఉరి!

నాయకుడు
గద్దెమీద
గద్ద!

ఎన్నికలు
పాతర వేయబడ్డ
విలువల జాతర!

బీ.పి.ఓ.
సంధ్యే
సూర్యోదయం!

మన మనీ
స్విస్ బ్యాంక్
హనీ (Honey)!

పల్లె ఆయువు
మింగింది
కాంక్రీటు రాహువు!

నేటి నాతిలో
ప్రేమ
రాతిలో తేమ!

మరణించిన
కవి
కిరణమై వెలిగే రవి

మారదు
సృష్టి
మార్చు దృష్టి!

మార్చు వైఖరి!
సుప్త సింహానికి
దొరకదు కరి!

---

CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

# కాల మహిమ

- కామేశ్వరి భమిడిపాటి

కాలమహిమ, కాలగమనం ఎరుగ రెవరూ
కాలం కాని కాలం కలికాలం, చలి కాలం
వేసవికాలం వర్షాకాలం కష్టకాలం గడ్డుకాలం
కాలానికి ఎన్నో నామాలు, లేవు కొలబద్దలు
కనులకు కానరాని, కరములకు పట్టు దొరకని
కాలం పరుగులిడి, పరిభ్రమించు నిరంతరం
పరమేష్టి సృష్టిలోని పద్మవ్యూహం కాల చక్రం
కాలగతికి లేదు పరిమితి, కష్టసుఖాలు, కలిమిలేములు
కన్నీటికాల్వలు, ఆనందభాష్పాలు కావడికుండలై
కదులు విచిత్ర చక్ర భ్రమణము కాలం
శ్రీకృష్ణదేవరాయలు, మౌర్య చంద్రగుప్తుడు, భోజరాజుల
స్వర్ణ యుగమే కాదు కృతయుగం, త్రేతాయుగం ద్వాపరయుగం,
శ్రీ రామాయణ, మహాభారత, భాగవతాది,
పురాణే తిహాసాల కాలములు అన్నీ కాలచక్రం లో భాగాలే
పుణ్యమూర్తులు, దేవాంస సంభూతులకె,
సిరి సంపదలు, సత్కీర్తి, సౌభాగ్య, భోగములను
త్రుటిలో, మరుగుపరచి,
భయానక ఇక్కట్ల పాల్జేసిన కాలమహిమ
అత్యంతాశ్చర్య కరం, అనూహ్యం,
పసిడిబాల్యం, మిసిమియవ్వనం,
వడలిన ముదిమిల క్రమ పరిణామం,
కలిమిలేములు కష్టసుఖములు,
చెలిమి బలిమిలు,
కలత, నలతలు, కాలమహిమలె
అత్యంత ఆహ్లాదవేళ ల, అనూహ్యప్రమాద మృత్యువులు,
అనారోగ్య, ఆవేదనాభరిత, పరిణామాలు
మరువలేని చెరిగిపోని హృదయవిదారక కన్నీటి
గాయముల కాలగతిని మాన్పి
కాలం చేసే అద్భుత మాయాజాలం
కటికదారిద్ర్య బాధల, కట, కట లాడు
నిరుపేదను సిరిసంప దలిచ్చి మురిపించి, అపరకుబేరుల,
అదోగతి పాలు జేయగలుగు సామర్థ్యమే కాలమహిమ


Livingston Pediatrics
*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

# పరిపూర్ణ ద్రౌపది

సాయి బ్రహ్మానందం గొర్తి

మహాభారతంలో అత్యంత ప్రభావితమైన పాత్రలు కుంతీ, ద్రౌపదీలవి. కుంతి జీవితంలో కొన్ని చర్యలు స్వయంకృతా పరాధాలు. అవే మహాభారత యుద్ధానికి నాంది పలికాయి. ద్రౌపది జీవితం అలాకాదు. ఇతరుల తప్పులు లేదా అనాలోచిత చర్యలకీ గురయిన వ్యక్తి. కడవరకూ కష్టాలూ, కన్నీళ్ళూ మోసింది. మొత్తం భారతం చూస్తే ద్రౌపది వ్యక్తిత్వమూ, మనస్తత్వమూ వేరుగా కనిపిసాయి. పైకి అయిదు గురు మహా పరాక్రమ వంతుల భార్య లా కనిపించినా,వ్యక్తిత్వమూ, కార్యాచరణలో వారిని మించిన మనో ధైర్యమున్న వనితలా కనిపిస్తుంది. అందుకే పంచ పాండవులూ ద్రౌపదిని సమానంగా ప్రేమించారు. అభిమానంతో ఆదరించారు. మహా భారతం దృష్ట్యా ద్రౌపది వ్యక్తిత్వాన్ని పరికించి చూస్తే ఒక అభిమానవతిగానూ, పౌరుషం కల వ్యక్తిగానూ అందరికీ తెలుసు. ఇవి కాకుండా ద్రౌపది మనస్తత్వాన్నీ, భర్తలతో జీవితాన్నీ, ప్రవర్తన నీ, ఇతరులతో తన బాంధవ్యాన్నీ, ఇవన్నీ వ్యాసుడు అరణ్య పర్వంలో ఆమె నోటే చెప్పిస్తాడు. అయిదుగురు భర్తలూ ఆమెను ఎందుకు అమితంగా ప్రేమిస్తారన్నది ద్రౌపది చేతే స్వయంగా పలికించాడు.

ఒక భర్తతోనే జీవించడం కష్టం అనుకునే స్త్రీలకి అయిదుగురు భర్తలతో ద్రౌపది ఎలా జీవించిందన్నది ఒక అర్థంకాని ప్రశ్నే! కేవలం జీవించడమే కాదు, భర్తల అనురాగాన్నీ సమంగా పొందింది. అలాగే తనూ వారినీ ప్రేమించింది. లేదు, ద్రౌపదికి భీముడంటే ఇష్టం; కాదు నకుల సహదేవులంటే ఇంకాస్త ఇష్టమంటూ అనేక కథనాలొచ్చాయి. అసలు ద్రౌపది అయిదు గురు భర్తల్నీ ఎలా సముదాయించేదన్నది వ్యాసుడు ఆమె ద్వారానే చెప్పిస్తాడు. కేవలం అనురాగాన్ని పంచడమే కాదు, భర్తలందరూ తన మాటల్నీ అమితంగా గౌరవిస్తారనీ అమెకు తెలుసు. ఆ గౌరవాలకి కారణాలు కూడా అమెకు తెలుసు. బయ టనుండి చూసే వారికి అయిదుగురు భర్తల్నీ తన గుప్పిట బంధించిందన్న అపోహ కలగచ్చు. ఎందుకంటే వారెప్పుడూ ద్రౌప దిని అందరి ముందూ అమిత గౌరవంతోనే చూసారు. వ్యక్తికి, ముఖ్యంగా స్త్రీకి, వన్నె తెచ్చేది శారీరిక సౌందర్యం కాదనీ, గుణ సౌందర్యమేనని అంతర్లీనంగా చెప్పిస్తాడు. దానికి సంబంధించి అరణ్యపర్వంలో ఒక ఘట్టముంది.

మహాభారతంలో అరణ్యపర్వం చాలా విశిష్టమైంది. ముందు జరగబోయే సంఘటనలన్నింటినీ ఇందులో చిన్నగా సూచిస్తాడు వ్యాసుడు. ముందు రాబోయే సంఘటనలకి ఒక రంగాన్ని సిద్ధం చేయడమన్నమాట. వ్యాసుణ్ణి మించిన కథకుడు లేరు. తను చెప్పబోయే ప్రతీ ముఖ్య ఘట్టానికీ ముందుగా ఒక వేదికపై చెప్పబోయే ముఖ్యాంశాన్ని సూచన ప్రాయంగా ఏదో విధంగా చెప్పిస్తాడు. యుద్ధ సమయంలో అర్జునుడికి బోధించిన భగవద్గీత లోని విషయాలు చిన్నగా కథల రూపంలో అరణ్యపర్వంలో చెబుతాడు వ్యాసుడు. ఈ అరణ్య పర్వంలో చెప్పిన కథలన్నీ భగవద్గీతా సారానికి సూక్ష్మ రూపం. జూదంలో రాజ్యం కోల్పోయి, ఓడిన పందానికి కట్టుబడి అరణ్యవాసానికని పాండ వులు బయల్దేరుతారు. ఆ సందర్భంగా కామ్యకవనంలో కొంత కాలం ఉండడానికి నిశ్చయించుకుంటారు. ఈ విషయం తెలిసి శ్రీ కృష్ణుడు సత్యభామా సమేతుడై కామ్యకవనానికి వెళతాడు. సరిగ్గా అదే సమయానికి మార్కండేయ మహర్షి కూడా పాండవుల రాక తెలుసుకొని వారి ఆశ్రమానికి వస్తాడు. మార్కండేయ మహర్షికి అతిధి సత్కారాలు చేస్తారు పాండవులు. మార్కండేయ మహర్షిని చూసి కొద్ది రోజులు అక్కడే ఉందామని శ్రీకృష్ణుడు నిశ్చయిం చుకుంటాడు. ద్రౌపది తోడుగా ఉంది కాబట్టి సత్య భామా సరే నంటుంది. ఆ సమయంలో మార్కండేయ మహర్షి ధర్మరాజుకి రాజ ధర్మాల గురించీ, న్యాయశాస్త్రం గురించీ, మనిషి చావు, పుట్టుకల గురించీ, మనో ధర్మం గురించీ ఇలా పలు అంశాలనీ స్పృశిస్తూ కథల రూపంలో చెబుతాడు. ఇందులోనే రాజు కుండా ల్సిన లక్షణాలూ, రాజ ధర్మాలూ, ప్రజా ధర్మాలూ, కాల పరిణామంలో మనిషిలో వచ్చే మార్పులూ, యుగాల తీరూ ఒకటేమిటి అన్నీ మార్కండేయుడు ధర్మరాజుకి భోదిస్తాడు. అక్కడే శ్రీ కృష్ణుడు కూడా ఉంటాడు. పాండవులతో కలిసి శ్రద్ధగా అన్నీ వింటాడు. అదలా ఉంచితే, ఆ సందర్భంలో పాండవులు ద్రౌపదిపై చూపించే ప్రేమకీ, ఆమె మాటలకీ, నిర్ణయాలకీ అత్యంత

ప్రాముఖ్యతనివ్వడం చూసి సత్యభామ ఆశ్చర్యపోతుంది. అసూయ చెందుతుంది. ద్రౌపది ఒక్కామె తన భర్తలయిదుగురినీ భలే చెప్పు చేతల్లో పెట్టుకుందిగదాని నెవ్వరబోతుంది. తనెంతో ప్రయత్నంతో శ్రీకృష్ణుణ్ణి తన చెప్పు చేతల్లో బంధించాననుకుంటే, తనకే తెలీయకుండా వేళ్ళ సందుల్లో ఇసకలా జారిపోతున్నాడని అనుకుంటుంది. ఒక భర్తనే వశం చేసుకోడం వల్ల కావడం లేదు. అలాంటిది అయిదుగుర్నెలా పాదాక్రాంతుల్ని చేసుకుందో కదాని సమాధానం దొరక్క సతమతమవుతుంది. ఎవరూ లేని సమయం చూసి ద్రౌపదినే అడుగుతుంది. "*నీ భర్తలయిదుగురికీ నువ్వంటే అమితమైన అనురాగముంది. ఒకరిని మించి మరొకరు నీపై ప్రేమ కురిపిస్తున్నారు. వాళ్ళందరి ఎడలా నువ్వు ఒకే విధంగా ఆసక్తి చూపిస్తూ మసలుకుంటున్నావు.. పాండవులంతటి మహా వీరులు నిన్ను ఎంతో మురిపంగా చూడ్డం చాలా వింతగా వుంది. వాళ్ళందరూ నీకు అడుగులకి మడుగులొత్తుతున్నారు. ఈ అద్భుత మహిమ నీకెలా వచ్చింది? ఏం నోవులు నోచావు? మంత్ర తంత్రాలు నేర్చుకున్నావా? ఏ ఏం మూలికలు ప్రయోగించావు? ఇలా నీ భర్తలు నీపై అనురాగం చూపించగల నేర్పరితనం ఎక్కడ నేర్చుకున్నావు? ఇంతటి మహాపురుషుల్ని ఆకట్టుకునే చతురత ఎలా సంపాదించావు? నాకంతు బట్టడం లేదు. నీ భర్తల అభిమానాన్ని ఎలా పొందగలిగావు? అందులో ఉన్న కిటుకూ, లోగుట్టూ ఏమిటి? అవి నాకు చెబితే నా భర్తయిన శ్రీకృష్ణుణ్ణి కూడా అదే విధంగా వశపరుచుకుంటాను. ద్రౌపదీ! నీ వ్యక్తిత్వం అసాధారణమైంది. అందుకే చెప్పమని ప్రాధేయపడుతున్నా!*" నంటూ సత్యభామ మనసులో ఉన్నదంతా కక్కుతుంది.

ఇటువంటి మాటలు వింటే ఏ స్త్రీకైనా కోపం వస్తుంది. ద్రౌపదికీ కోపం వచ్చింది. కానీ పైకి ఏమాత్రం కనబడనీయకుండా నవ్వుతూ సమాధానం చెప్పింది. ఇక్కడ కోపం అణచుకోడమనే గుణాన్ని ద్రౌపదిలో చూపించాడు. ముఖ్యంగా ఇంటికొచ్చిన అతిథుల్ని గౌరవించాలన్న ఉత్తమ లక్షణాలు కలిగిన యువతిలా ద్రౌపది కనిపిస్తుంది. సత్యభామడిగిన ప్రశ్నలు విని ఆమె తెలివి తక్కువ తనాన్నీ, డొల్లతనాన్ని చూపిస్తూ ఇలా అంటుంది. "*సత్యభామా! నీవెంత అందంగకత్తెవైతే మాత్రం నన్ను తక్కువస్థాయి స్త్రీలతో జమకట్టి ఇలా అడగచ్చా? నీవిలా అడిగావన్నదే నమ్మశక్యం కావడం లేదు. శ్రీకృష్ణుడి లాంటి పురుషోత్తముడి భార్య అడగాల్సిన ప్రశ్నలేనా ఇవి?*" అంటూ సత్యభామతో చనువుగా నవ్వుతూ, మెల్లగా చీవాట్లు పెట్టింది. సత్యభామకేమీ అర్థం కాక ఆశ్చర్యబొతే మరలా ద్రౌపదే సుదీర్ఘంగా చెప్పింది. "*మంత్ర తంత్రాలతోనూ, మూలికలతోనూ, ఔషధాలతోనూ భర్త వశమవుతాడనుకోడం తెలివి తక్కువ తనమే కాదు. మూర్ఖత్వం కూడాను. ఔషధాలు ప్రయోగిస్తే, అవి బెడిసికొట్టి వికటిస్తే భర్తలకి రోగాలు సంక్రమిస్తాయి. తద్వారా అపకీర్తీ, బాధా మిగులుతాయి. ఇలాంటి స్వయంకృతాపరాధాల వల్ల ఒరిగేదీ పుట్టెడు దుఃఖం మాత్రమే! కాబట్టి భర్తల్ని మోసగించే పనులు భార్యలు చెయ్యకూడదు. వారి మనసు తెలుసుకొని మసలాలి. అదే అనుకూల దాంపత్యానికి దారి తీస్తుంది. ఇదే భర్తని ఆకట్టుకునే ఉత్తమ లక్షణమని గ్రహించు. పాండవుల పట్ల నేనెలా ప్రవర్తిస్తానో, ఎలా వారి అనురాగాన్నీ పొందగలిగానో చెబుతాను. విను.*

*భర్తలు పరాయి స్త్రీలపై అనురక్తులయి ఉంటే వారిపై నేను కోపగించుకోను. కోపగించుకున్నంత మాత్రంచేత నేను వారిని ఆపలేను. ఇవన్నీ చూసి వింతపనులు చేయను. మాటలతో దెప్పను. అది నా నైజం కాదు. ఇవేమీ జరగనట్లుగానే ప్రవర్తిస్తాను. వాళ్ళని ఎప్పటిలాగే చూస్తాను. నా భర్తలు ఒకరి గురించి ఇంకోకరికి నేరాలు చెప్పను. ఒకరి ఎదుట ఇంకొకరి ప్రస్తావనే తీసుకురాను. నాకేదయినా నచ్చనిదుంటే అందరినీ కూర్చోబెట్టి నా మనసులో ఉన్నది నిష్కర్షగా చెబుతాను. నేను నా భర్తల ఎడల తప్పుగా ప్రవర్తించను. అదేవిధంగా వారూ నడచుకునేలా చూస్తాను. వారికి కావల్సిన సదుపాయాలు అంటే స్నానం, తిండీ, నిద్రలకి కావల్సిన వన్నీ అమరుస్తాను. వీరికేం కావాలన్నా నేనే స్వయంగా చూస్తాను కానీ సేవకుల్ని నియోగించను. అలాగే ఇంటిలో ధాన్యాన్ని కానీ, ధనం కానీ, బంగారం కానీ వ్యర్థం చేయను. అనవసరంగా వెచ్చించను. ఇంటినీ, వంటింటినీ శుభ్రంగా ఉంచుతాను. చుట్టాలందరితోనూ ఎల్లప్పుడూ మంచిగా ఉంటాను.*

*ఇహ నా సంగతంటావా, నేను పరపురుషులు దేవతలైనా సరే, యక్షులూ, గంధర్వులూ అయినా సరే వారిని గడ్డిపోచతో సమంగా చూస్తాను. వారి యెడల పతిభావన ఎప్పటికీ చేయను.*


*అటువంటి ఆలోచనే రానీయను. అలాగే ఇతరులతో వాదులాడ్డం, మితిమీరి హాస్యం చెయ్యడం, పరపురుషుల్ని ఆకర్షించుకోవడానికి వారి ఎదుట పలుమార్లు తిరగడం వంటి పనులు చేయను. అలాంటి చర్యల జోలికే పోను. మా అత్తగారితో పూజ్యభావం కలిగి ఆమెను నొప్పించకుండా నడచుకుంటాను. ఇంటికొచ్చిన అతిథుల్ని పూజ్య భావంతో మర్యాదలు చేస్తాను. క్షమ, సంప్రీతి, వినయం, మంచి తనం వంటి గుణాలు వదిలేయకుండా ప్రవర్తిస్తాను. నా భర్తలు చేసే యజ్ఞ యాగాదులకి కావల్సినవన్నీ నేనే స్వయంగా సమకూరు స్తాను. ఇంట్లో ఉన్న అందర్నీ సంతోషంగా ఉంచడం నా కర్తవ్యగా భావిస్తాను. ధర్మరాజు అంతఃపురంలో నూరువేలమంది సేవకులు పగలూ,రాత్రీ సేవ చేస్తూ ఉంటారు. వారందర్నీ ఓ కంట కని పెడతాను. వారేం ఉపచారాలు చేస్తున్నారో, అపచారాలు చేస్తున్నా రో ఎల్లప్పుడూ గమనిస్తూనే ఉంటాను. వారందరూ క్రమశిక్షణతో మసలుకునేలా చూస్తాను. అలాగే సేవకులందరికీ భోజన సదుపాయా లందుతున్నాయా, వారికి భత్యాలు అందుతున్నాయా అంటూ ప్రతీ ఒక్కరినీ అడిగి తెలుసుకుంటాను. పనిచేయని వారిని విధుల్నుండి తప్పిస్తాను. వారు తప్పుచేస్తే శిక్షించడానికి వెను కాడను. ధనాగారంలో వస్తువులూ, నిత్యమూ జరిగే ఆదాయ వ్యయాలన్నీ నాకు తెలీకుండా జరగవు. అంతటా జాగరూకతతో ఉంటాను. కుటుంబాన్నంతటినీ ఈదే దాన్ని నేనే! ఓ సత్యభామా, ఇలాంటి చర్యల వలనే నా భర్తల అనురాగాన్ని చూరగొలుగుతున్నాను. నీవు చెప్పినట్లుగా వశీకరణ విద్యలూ, ఇంద్రజాల కళలూ నాకు తెలీవు. వారిని వశబరుచుకోడానికి ఏ మూలికలూ వాడను. నా ప్రేమతోనే వారిని బంధిస్తాను."* అంటూ ద్రౌపది తనగురించి చెబుతుంది.

ఇదంతా విని సత్యభామ సిగ్గుతో తలవంచుకుంటుంది. ద్రౌపదిని క్షమాపణడుగుతుంది. ఏదో తెలివితక్కువ తనం వల్ల వశీకరణవిద్యలంటూ అడిగానని, దయతో వాటిని పరిహాసాలుగానే అనుకోమని వేడుకుంటుంది. ద్రౌపది సరేనని శ్రీకృష్ణుణ్ణి ఎలా ప్రేమగా చూసుకోవాలో, తన సవతులతో ఎలా మసలుకోవాలో వివరంగా చెబుతుంది. ఆ మర్నాడు శ్రీకృష్ణుడూ, సత్యభామా ద్వారకకి శలవు తీసుకున్నట్లుగా చెబుతూ ఆ అధ్యాయం ముగుస్తుంది.

ఇక్కడ రెండు విషయాలు గమనించాలి. **ఒకటి.** సత్యభామెప్పుడూ భర్తని తన చెప్పుచేతల్లో ఉంచుకోవాలని ఆరాటపడుతూ ఉంటుంది. ద్రౌపది దీనికి విరుద్ధంగా కుటుంబాన్ని చక్కదిద్దుతూ భర్తలు తన చెప్పుచేతల్లో నడుచుకునేలా పరిస్థితులు కలగజేస్తుంది. **రెండోది.** ద్రౌపది ఇంటినీ, తన చుట్టూ ఉన్న వారినీ, నొప్పించకుండా మెప్పించే చాకచక్య గుణంతో వ్యవహరించడం కనబడుతుంది. అదొక్కటే కాకుండా వినయం, విధేయత ఎక్కడుండాలో చెబుతుంది. పెద్దల ఎడల ఎలా ఉండాలో విశదీకరిస్తుంది. పనివారల ఎడల ఎలా వ్యవహరిస్తుందో చెబు తుంది. కుటుంబ వ్యవహారాలన్నీ తనే నడుపుతున్నాననే భావన కలగజేస్తుంది. భర్తలు తనతో ఎలా ఉండాలని కోరుకుంటుందో, తనూ అదే విధంగా వారితో ఉంటుంది. భర్తలు పరస్త్రీలపట్ల ఆకర్షితులయ్యారని తనూ అదే దారి అవలంబించనని సూటిగానే చెబుతుంది. అలాగే ఎదుటివారి మనస్సు, భర్తలయినా సరే, మార్చడం అంత సులభంకాదని గ్రహింపున్న వ్యక్తిగా ద్రౌపది కనిపిస్తుంది.

ఇదంతా చూస్తే ద్రౌపది చాలా తెలివయిన వ్యక్తిగా, ఇంటా, బయటా వ్యవహారాలన్నీ చాకచక్యంతో చక్కబెట్టే స్త్రీ మూర్తిగా వ్యాసుడు చూపించాడు. ఎంతో వ్యవహారదక్షత కలిగిన స్త్రీ లా, పరిణితి చెందిన వ్యక్తిగా ద్రౌపదిని చిత్రీకరించాడు వ్యాసుడు. అరణ్య పర్వంలో కామ్యకవనానికి పాండవుల్ని చూడ్డానికి శ్రీకృష్ణుడొక్కడే రావచ్చును. కానీ వెంట సత్యభామని తీసుకురావడంలో అర్థమూ, ప్రయోజనమూ వేరే ఉన్నాయి. ద్రౌపది ఎంతటి ఉదాత్తమైన స్త్రీయో సత్యభామకీ, తద్వారా మహాభారతం చదివే వారికీ చెప్పడానికే వ్యాసుడు ఇది రాసాడనిపిస్తుంది.

మహాభారతంలో ఈ "సత్యభామా, ద్రౌపదుల సంవాదం" అనే అధ్యాయం ద్వారా ద్రౌపది వ్యక్తిత్వాన్ని వ్యాసుడు ఆమె గొంతుకతోనే పలికించాడు. ఆమె ప్రవర్తననీ, గడిపిన జీవితాన్ని బట్టి చూస్తే ఆమె ఎలాంటి స్త్రీయో తెలుస్తూనే ఉంటుంది. వ్యాసుని దృష్టిలో ద్రౌపది పరిపూర్ణ వ్యక్తి. ఇంతకు మించి భాష్యం అవసరంలేదు. మరోసారి ద్రౌపది వ్యక్తిత్వాన్ని మనం కొత్తగా నిర్వచించ నక్కర్లేదు.


ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING
COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

`

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Uppala Anantha Sudhakar**
**193 Linda LN, EDISON, NJ 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*********************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time